TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
ఆదివారం ఏప్రిల్ 28,2024

## ఎలైన్‌మెంట్, స్టేషన్ల ఖరారుకు క్షేత్రస్థాయి పరిశీలన



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231


# మంత్రులకు సవాల్!

### ఒక్కో లోక్‌సభ స్థానానికి ఒక్కొక్కరు ఇన్‌ఛార్జి
### సమన్వయం నుంచి విజయం వరకు వారిదే బాధ్యత
### త్రిముఖ పోరులో గరిష్ఠ ఫలితాల కోసం కాంగ్రెస్ వ్యూహరచన



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
: లోక్‌సభ ఎన్నికలు మంత్రులకు సవాలుగా మారాయి. పలు లోక్‌సభ నియోజకవర్గాలకు మంత్రులను ఇన్‌ఛార్జిగా నియమించిన కాంగ్రెస్.. ఆయా నియోజకవర్గాల్లో నాయకులను సమన్వయపరచడం, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీలను సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు గెలుపు బాధ్యతలను అప్పగించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు రాష్ట్రవ్యాప్తంగా దృష్టి సారించినా, మంత్రులకు ప్రత్యేకంగా నియోజకవర్గాల బాధ్యతలను పార్టీ అప్పగించింది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రతిరోజు సభలు, రోడ్‌షోల్లో పాల్గొంటున్నారు. మంత్రులు కూడా తమకు అప్పగించిన నియోజకవర్గాలపై పూర్తిగా దృష్టి సారించారు. సగానికి పైగా స్థానాల్లో త్రిముఖపోటీ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడంపై వ్యూహరచన చేస్తున్నారు. పర్యటించినపుడు ఇదే విషయమై దిశానిర్దేశం చేశారు. మిగతా 2పేజీలో

## తెలంగాణ బరిలో తమిళ పార్టీ



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
తెలంగాణలో తొలిసారిగా ఓ తమిళపార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేస్తోంది. తమిళనాడు కేంద్రంగా రాజకీయ కార్యకలాపాలు కొనసాగిస్తున్న విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) పార్టీ తరఫున హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాలకు ఆ పార్టీ అభ్యర్థులుగా జె.పద్మజ, పగిడిపల్లి శ్యామ్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. హైదరాబాద్ లోక్‌సభకు పోటీచేస్తున్న జె.పద్మజ ముషీరాబాద్‌లో ఉంటుండగా.. సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న పగిడిపల్లి శ్యామ్ కుత్బుల్లాపూర్‌లోని సూరారం కాలనీలో ఉంటున్నారు. తమిళనాడులో బహుజనులు, దళితుల మిగతా 2పేజీలో

## భాజపాను ఓడించేందుకు సీపీఎం, కాంగ్రెస్ కలిసి పనిచేస్తాయి



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
భాజపాను ఓడించడానికి రాష్ట్రంలో సీపీఎం, కాంగ్రెస్ అన్ని రకాలుగా కలిసి ముందుకెళ్లేందుకు నిర్ణయించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సీపీఎం రాష్ట్ర నేతలు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, సీతారాములు, వీరయ్య శనివారం సీఎం నివాసానికి వచ్చి ఆయనతో చర్చించారు. మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావులు కూడా పాల్గొన్నారు. సమావేశానంతరం సీపీఎం నేతలతో కలిసి సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. 'ఏఐసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర సీపీఎం నాయకులతో చర్చించాం. దేశంలో ఇండియా కూటమి గెలుపు చాలా అవసరం. ఇందులోని పార్టీలన్నీ కలిసి పనిచేయాలి.

## 14 ఎంపీ సీట్లు రాకుంటే సీఎం రాజీనామా చేస్తారా?



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 14 సీట్లు రాకుంటే సీఎం పదవికి రాజీనామా చేయడానికి రేవంత్‌రెడ్డి సిద్ధమేనా? అని భాజపా శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలు వంద రోజుల కాంగ్రెస్ పాలనకు రిఫరెండం అని అంటున్న సీఎం ఈ సవాల్‌ను స్వీకరించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్ల ప్రాతిపదికన లోక్‌సభ ఎన్నికల్లో 14 ఎంపీ సీట్లు రావాలన్నారు. శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ, ఇతర నేతలతో కలసి ఆయన మాట్లాడారు. ఆగస్టు 15న రుణమాఫీ ఒక్కటే కాదని.. అన్ని హామీలూ అమలుచేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయాల నుంచి తప్పుకొంటాననే లేఖ, స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా పంపిస్తానన్నారు.
మిగతా 2పేజీలో

# భారాసకు ఒక్క సీటూ రాదు-సీఎం రేవంత్‌రెడ్డి




**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో భారాస ఒక్క ఎంపీ సీటును కూడా గెలవలేదని పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. "తాజా సర్వేల్లో మెదక్‌లోనూ మూడో స్థానంలో ఉంది. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కచ్చితంగా గెలుస్తారు. 2004 ఫలితాలే పునరావృతమవుతాయి. ఖమ్మం, నల్గొండలలో మాత్రమే భారాస రెండో స్థానంలో ఉంది. మిగిలిన అన్నిచోట్ల మూడో స్థానానికే పరిమితమవుతుంది. రాష్ట్రంలో భారాసకు 100కి పైగా ఎమ్మెల్యే సీట్లు వస్తాయని గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ పదే పదే చెప్పారు. ఫలితం ఏమైందో చూశారు. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లోనూ అలాగే చెప్పుకొంటున్నారు. ఫలితాలెలా ఉంటాయో మీరే చూస్తారు. అమేఠీ నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తారు. ప్రియాంక పోటీపై ఇంకా స్పష్టత రాలేదు. వచ్చే నెల మొదటి వారంలో రాహుల్, ప్రియాంక, ఖర్గే వంటి అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటిస్తారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని అధిష్ఠానం నిర్ణయిస్తే వెళ్తాను" అని రేవంత్‌రెడ్డి చెప్పారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో శనివారం మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. మిగతా 2పేజీలో

## తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు 625 నామినేషన్లు




**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
తెలంగాణలో నామినేషన్ల పరిశీలన తర్వాత 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 625 నామినేషన్లు ఆమోదించినట్టు ఈసీ అధికారికంగా ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 893 మంది 1,488 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా.. వాటిలో 268 మందికి చెందిన 428 సెట్లను ఈసీ తిరస్కరించింది. మల్కాజిగిరిలో 114 మంది నామినేషన్లు వేయగా.. వాటిలో 77 తిరస్కరణకు గురయ్యాయి. మెదక్‌లో ఒక నామినేషన్ చెల్లుబాటు కాకపోగా.. 53 ఆమోదించారు. ఆదిలాబాద్‌లో 10, పెద్దపల్లిలో 14, కరీంనగర్‌లో 20, నిజామాబాద్‌లో 10, జహీరాబాద్‌లో 14, సికింద్రాబాద్‌లో 11, హైదరాబాద్‌లో 19, చేవెళ్లలో 18, మహబూబ్ నగర్‌లో 7, నాగర్ కర్నూలులో 13, నల్గొండలో 25, భువనగిరిలో 10, మహబూబాబాద్‌లో 5, ఖమ్మంలో 4, వరంగల్‌లో 10 నామినేషన్లను తిరస్కరించినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) వికాస్ రాజ్ వెల్లడించారు. పరిశీలన అనంతరం ఆదిలాబాద్‌లో 13, పెద్దపల్లిలో 49, కరీంనగర్‌లో 33, నిజామాబాద్‌లో 32, జహీరాబాద్‌లో 26, సికింద్రాబాద్‌లో 46, హైదరాబాద్‌లో 38, చేవెళ్లలో 46, మహబూబ్ నగర్‌లో 35, నాగర్ కర్నూలులో 21, నల్గొండలో 31, భువనగిరిలో 51, వరంగల్‌లో 48, మహబూబాబాద్‌లో 25, ఖమ్మంలో 41 నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు ఆమోదించినట్లు చెప్పారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 29న ముగియనుంది. అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ఈసీ వెల్లడించనుంది. మిగతా 2పేజీలో

## భారాస నేతల్ని భాజపాలోకి పంపుతున్న కేసీఆర్ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
భారాస వారు ఎలాగూ గెలవలేరు. అందుకే కాంగ్రెస్ పార్టీని ఓడిద్దామనే కుట్రతో ఆ పార్టీ నాయకులను కేసీఆర్ భాజపాలోకి పంపుతున్నారు' అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. తద్వారా ఆయన తన కుమార్తె కవిత విడుదలకు మార్గం సుగమం చేసుకుంటున్నారని అన్నారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మెదక్ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌తో కలసి ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో, అనంతరం పార్టీ కార్యాలయంలో మంత్రి సురేఖ మాట్లాడారు. "ఇప్పటికే లిక్కర్ కేసులో కవిత జైల్లో ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కేటీఆర్, కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయంఇక్కడి భారాస అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కలెక్టర్‌గా ఉన్న సమయంలో మిగతా 2పేజీలో



అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION



అక్షర విజేత
ఆదివారం ఏప్రిల్ 28,2024
హైదరాబాద్

## భాజపాను ఓడించేందుకు సీపీఎం, కాంగ్రెస్ కలిసి పనిచేస్తాయి సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో :
ఈ మేరకు తెలంగాణలో సమష్టిగా ముందుకెళ్లేందుకు కొన్ని ప్రతిపాదనలు సీపీఎం నేతల ముందు పెట్టాం. భువనగిరిలోనూ కాంగ్రెస్‌కు మద్దతివ్వాలని కోరాం' అని సీఎం తెలిపారు. తమ్మినేని మాట్లాడుతూ.. 'మా పార్టీకి భువనగిరిలో మద్దతివ్వాలని సీఎంను కోరాం. కానీ అక్కడ కూడా కాంగ్రెస్‌కే మద్దతివ్వాలని ఆయన సూచించారు. దీనిపై సీపీఎం జాతీయ, రాష్ట్ర కమిటీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. మిగిలిన స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించడానికి మా కార్యకర్తలు కృషి చేస్తారు' అని స్పష్టం చేశారు.నేడు నిర్ణయం: కాగా భువనగిరిలో ఇరు పార్టీలు స్నేహపూర్వకంగా పోటీ పడదామని సీపీఎం నేతలు రేవంత్‌రెడ్డితో అన్నట్లు తెలుస్తోంది. అలా చేస్తే ఇరు పార్టీలకూ నష్టమని, భువనగిరి నుంచి సీపీఎం అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవాలని సీఎం కోరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం సీపీఎం రాష్ట్రకార్యదర్శి వర్గం సమావేశమై చర్చించింది. భువనగిరి సీపీఎం అభ్యర్థిని ఉపసంహరించాలా? వద్దా? అన్న విషయంపై మాట్లాడారు. అయితే ఎంపీ సీటు కావడంతో పార్టీ జాతీయ నాయకత్వంతో మాట్లాడి తమ నిర్ణయాన్ని ఆదివారం ప్రకటించాలని నిర్ణయించారు. సమావేశంలో సీఎంను కలిసిన నాయకులతోపాటు బీవీ రాఘవులు, జ్యోతి, జాన్‌వెస్లీ, పోతినేని సుదర్శన్, డీజీ నర్సింగరావు, మల్లు లక్ష్మి, సాగర్ తదితరులు ఉన్నారు.

## భారాస నేతల్ని భాజపాలోకి పంపుతున్న కేసీఆర్ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో :
: 'భారాస వారు ఎలాగూ గెలవలేరు. అందుకే కాంగ్రెస్ పార్టీని ఓడిద్దామనే కుట్రతో ఆ పార్టీ నాయకులను కేసీఆర్ భాజపాలోకి పంపుతున్నారు' అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. తద్వారా ఆయన తన కుమార్తె కవిత విడుదలకు మార్గం సుగమం చేసుకుంటున్నారని అన్నారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మెదక్ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌తో కలసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో, అనంతరం పార్టీ కార్యాలయంలో మంత్రి సురేఖ మాట్లాడారు. "ఇప్పటికే లిక్కర్ కేసులో కవిత జైల్లో ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కేటీఆర్, కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయం. ఇక్కడి భారాస అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కలెక్టర్‌గా ఉన్న సమయంలో రైతుల ఉసురు పోసుకున్నారు. ఎలాంటి మచ్చ లేని నీలం మధును గెలిపించుకోండి" అని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎలైన్‌మెంట్, స్టేషన్ల ఖరారుకు క్షేత్రస్థాయి పరిశీలన

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో
శంషాబాద్ విమానాశ్రయ మెట్రో మార్గంలో నాగోల్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 14 కిలోమీటర్ల మార్గంలో 13 స్టేషన్లు రాబోతున్నాయని హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత నాగోల్ స్టేషన్ సమీపంలో మొదటి స్టేషన్‌తో మొదలై, నాగోల్ చౌరస్తా, అల్కాపురి చౌరస్తా, కామినేని ఆసుపత్రి, ఎల్బీనగర్ కూడలి, సాగర్ రింగ్‌రోడ్డు, మైత్రీనగర్, కర్మన్‌ఘాట్, చంపాపేట రోడ్ కూడలి, ఒవైసీ ఆసుపత్రి, డీఆర్‌డీవో, హఫీజ్ బాబానగర్, చాంద్రాయణగుట్ట ప్రాంతంలో స్టేషన్లు రాబోతున్నాయని వెల్లడించారు. ఈ మార్గంలో మెట్రోరైలు ఎలైన్‌మెంట్, స్టేషన్ల స్థానాలను ఖరారు చేసేందుకు శనివారం ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కాలినడకన పరిశీలించారు. అనంతరం మీడియాకు వివరాలు వెల్లడించారు.ఖరారు చేసేందుకు శనివారం ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కాలినడకన పరిశీలించారు. అనంతరం మీడియాకు వివరాలు వెల్లడించారు.
నాగోల్‌లో ఇప్పుడున్న స్టేషన్ సమీపంలోనే న్యూ నాగోల్ ఎయిర్‌పోర్ట్ స్టేషన్ ఎడమవైపు(ఎల్బీనగర్ మార్గంలో) వస్తుంది. ఈ రెండింటినీ కలిపేలా విశాలమైన స్కైవాక్ నిర్మించనున్నట్లు తెలిపారు.
నాగోల్‌లో మూసీ వంతెన వద్ద మంచినీటి పైపులైన్లు, హెచ్‌టీ విద్యుత్తు లైన్లు ఉన్నందున మెట్రో ఎలైన్‌మెంట్‌ను 10మీటర్లు ఎడమ వైపు మార్చాలని, మూసీ పునరుజ్జీవ పనులకు ఇబ్బంది లేకుండా పొడవైన స్పాన్‌లు ఉండేలా ప్రణాళిక రూపొందించాల్సి ఉందని పేర్కొన్నారు.
బైరామల్‌గూడ/సాగర్ రోడ్ జంక్షన్‌లో బహుళ ఫ్లైఓవర్లు ఉండటంతో మెట్రో లైన్ ఎత్తు అసాధారణంగా పెరుగుతుంది. దీన్ని తగ్గించడానికి ఎలైన్‌మెంట్‌ను కుడివైపు మార్చాల్సి వస్తుందని, ఫ్లైఓవర్ కారణంగా చాంద్రాయణగుట్ట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ నిర్మాణం సవాల్‌గా మారనుందన్నారు.
స్టేషన్ల పేర్ల ఎంపికపై సలహాల స్వీకరణ
నాగోల్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు పలు ఫ్లైఓవర్ల కారణంగా స్టేషన్ల కోసం భూసేకరణ అనివార్యంగా మారిందని, ప్రైవేటు ఆస్తులు కనిష్ఠంగా సేకరించేలా జాగ్రత్తగా ప్రణాళిక వేయాలని అధికారులను మెట్రోరైలు ఎండీ ఆదేశించారు. మెట్రో రైలు స్టేషన్ స్థానానికి సంబంధించి, వాటి పేర్ల ఖరారుకు ట్రాఫిక్ పోలీసులు, సాధారణ ప్రజల నుంచి సలహాలు స్వీకరించాలని సూచించారు. ఎండీ వెంట సీఈఈ డీవీఎస్ రాజు, సీఎస్‌టీఈ ఎస్.కె.దాస్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనంద్ మోహన్, జీఎం బీఎన్ రాజేశ్వర్, ఎస్ఈ వై.సాయపరెడ్డి, డీపీఆర్ కన్సల్టెన్సీ ఇంజినీరింగ్ నిపుణులు ఉన్నారు.

# భారాసకు ఒక్క సీటూ రాదు

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో :
మతాన్ని నమ్ముకొని భాజపా రాజకీయం
"భాజపా ముందు నుంచీ మతాన్ని నమ్ముకుని రాజకీయం చేస్తోంది. ఇప్పుడు పతాకస్థాయికి చేరుకుంది. మూలాలపైనే దాడి చేస్తోంది. హైదరాబాద్ టికెట్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి ఇచ్చాం. భాజపాకు ఎంఐఎంతో అవగాహన లేకపోతే.. హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా హిందూ అభ్యర్థిని ఎలా నిలబెట్టింది? 'ఒక్క ముస్లిం కూడా మాకు ఓటేయొద్దు.. మొత్తం ముస్లిం ఓట్లన్నీ అసదుద్దీన్ ఒవైసీకే వేయాలి' అన్న ఉద్దేశంతోనే హిందూ అభ్యర్థిని పెట్టారు. నిజంగానే ఎంఐఎంను ఓడించాలనుకుంటే.. అక్కడ ముస్లిం అభ్యర్థిని భాజపా నిలబెట్టాలి. హిందూ ఓట్లన్నీ ఒకవేళ భాజపాకే పడతాయని అనుకున్నా.. ముస్లిం ఓట్లలో విభజన జరిగి.. ఆ ఓట్లు, ఈ ఓట్లు తోడైతే.. అసదుద్దీన్ ఓడిపోవడానికి అవకాశాలుండేవి. ఎంఐఎం అభ్యర్థిని ఓడించాలన్న వ్యూహమే భాజపాకు లేదు.
అసభ్య భాషకు ఆద్యుడు కేసీఆరే
భారత్ సమాఖ్య దేశం. ముఖ్యమంత్రులందరికీ ప్రధాని పెద్దన్న లాంటివారే. నేను మోదీని బడే భాయ్ అన్నది కాంగ్రెస్ పార్టీ వేదికపై నుంచి కాదు. ప్రభుత్వ కార్యక్రమంలో అన్నాను. ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి ఉన్న సంబంధం నేపథ్యంలో అన్నాను. అసభ్య భాషకు ఆద్యుడే కేసీఆర్. నల్గొండ, సిరిసిల్ల సమావేశాల్లో ఆయన ఎలాంటి భాష మాట్లాడారో ప్రజలు వినలేదా? ఒకసారి ఆయన భాషను ఆయనకే వినిపించాలి. రైతు ఆత్మహత్యలపైనా భారాస రాజకీయం చేస్తోంది. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సుపరిపాలన అందించాం. ఇచ్చిన హామీలను అమలు చేశాం. నాలుగు నెలల్లో రూ.27 వేల కోట్లు అప్పులకు వడ్డీ కింద కట్టాం. ధనిక రాష్ట్రమంటూ అందర్నీ కేసీఆర్ మభ్యపెట్టారు. అందుకే మేము రాగానే విద్యుత్, నీరు, ఆర్థికంపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. అసెంబ్లీలో చర్చించడానికి భారాసకు అవకాశమిచ్చాం. చెప్పడానికి ఏమీ లేక కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా తప్పించుకున్నారు.
2021లోనే కాళేశ్వరంలో లోపాల గుర్తింపు
కాళేశ్వరంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) అధ్యయనం చేస్తోంది. ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చే నివేదిక ఆధారంగా ముందుకెళ్తాం. స్ట్రక్చరల్ ఇంజినీర్లు చేయాల్సిన పనిని కేసీఆర్ చేస్తే.. కాళేశ్వరం నడుము విరిగింది. ఆయన చేసింది కాకుండా.. మమ్మల్ని కూడా అలాగే చేయమంటున్నారు. 2021లోనే కాళేశ్వరంలో లోపాలు గుర్తించినట్లు అధికారికంగా సంబంధిత నిర్మాణ సంస్థకు అధికారులు లేఖ రాశారు. దాన్ని కేసీఆర్ బయటకు రానీయకుండా తొక్కిపెట్టారు. ఆ తర్వాత రెండున్నరేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో మరమ్మతులు చేసి ఉండొచ్చు కదా! అక్టోబరు 2023న లోపాలు బయటపడినప్పుడు.. డిసెంబరు 3 వరకూ ఆయనే సీఎంగా ఉన్నారు కదా! అప్పుడెందుకు పనులు చేయలేదు? నీళ్లు మొత్తం ఎందుకు వదిలేశారు? ఏయే మరమ్మతులు చేయాలనేది ఎన్‌డీఎస్‌ఏ చెప్పాలి. తుమ్మిడిహెట్టి నిర్మాణంపై మహారాష్ట్రతో చర్చలు జరుగుతున్నాయి. భూసేకరణ తర్వాత ప్రారంభిస్తాం. గత ఏడాది ఇవే తేదీల్లో విద్యుత్, నీటి సరఫరా వివరాలు తీసుకోండి. ఇప్పటి వివరాలు తీసుకోండి. గత సంవత్సరం కంటే 50 శాతం అదనంగా విద్యుత్, నీటి సరఫరా అందిస్తున్నాం. అయినా సరిపోవడం లేదు. కారణం.. రిజర్వాయర్లలో నీళ్లు ఇంకిపోయాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. వందల సంఖ్యలో బోర్లు ఎండిపోయాయి. నల్లా నీటిపైనే ఆధారపడాల్సి వస్తోంది. అందుబాటులో ఉన్న ప్రతి చుక్కను ఒడిసిపట్టి.. జాగ్రత్తగా వినియోగించుకుంటున్నాం. ఇది కేసీఆర్ తెచ్చిన కరవు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మంత్రులకు సవాల్!

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో :
లోక్‌సభ ఎన్నికలు మంత్రులకు సవాలుగా మారాయి. పలు లోక్‌సభ నియోజకవర్గాలకు మంత్రులను ఇన్‌ఛార్జిగా నియమించిన కాంగ్రెస్.. ఆయా నియోజకవర్గాల్లో నాయకులను సమన్వయపరచడం, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీలను సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు గెలుపు బాధ్యతలను అప్పగించింది.పట్టు నిలబెట్టుకునేలా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని లోక్‌సభ స్థానాల్లో విజయానికి పార్టీ వ్యూహరచనను అమలు చేస్తున్నారు. ప్రత్యేకించి ఆయన మహబూబ్‌నగర్, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ తదితర స్థానాలపై ఎక్కువగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం తెలుసుకొంటూ మంత్రులు, ఎమ్మెల్యేలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవడంతోపాటు, అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ వచ్చిన నియోజకవర్గాల్లో ఆ పట్టు నిలుపుకొనేలా చూడటం కూడా కొందరు మంత్రులకు పరీక్షగా మారింది. మంత్రివర్గ విస్తరణలో పదవి కోసం ఎదురు చూస్తున్నవారు కూడా లోక్‌సభ ఎన్నికల్లో తమ సత్తా చాటుకొనే ప్రయత్నాల్లో ఉన్నారు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో కొందరు మంత్రులకు వారు ప్రాతినిధ్యం వహించేవి, మరికొందరికి ఇతర నియోజకర్గాల బాధ్యతలు అప్పగించారు. ఒకే లోక్‌సభ స్థానం పరిధిలో ఇద్దరు మంత్రులుంటే వారిలో ఒకరికి ఇతర నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు.మహిళా మంత్రుల సమన్వయం మహబూబాబాద్ స్థానం పరిధిలోని ములుగు నుంచి గెలిచిన మంత్రి సీతక్కకు ఆదిలాబాద్ లోక్‌సభ బాధ్యత అప్పగించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు సెగ్మెంట్లలో కలిపి అతి తక్కువ ఓట్లు వచ్చిన వాటిలో ఆదిలాబాద్ లోక్‌సభ స్థానం ఒకటి. భారాసకు 4.64 లక్షల ఓట్లు, భాజపాకు 4.47 లక్షల ఓట్లు రాగా.. కాంగ్రెస్‌కు 2.51 లక్షలు మాత్రమే దక్కాయి. ఏడింటిలో ఒక స్థానం నుంచి మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచారు. అవసరమైనప్పుడల్లా తన సొంత లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో పర్యటిస్తూనే మంత్రి సీతక్క ఇన్‌ఛార్జిగా ఆదిలాబాద్‌పై పూర్తిగా దృష్టి కేంద్రీకరించారు. తెలంగాణ ఉద్యమం, హక్కుల ఉద్యమాల్లో మమేకమై నిత్యం ప్రజలతో ఉండే ఆత్రం సుగుణను అభ్యర్థిగా ఎంపిక చేయించారు. ఏకైక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి సీతక్క విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వరంగల్‌కు చెందిన మంత్రి కొండా సురేఖకు పార్టీ మెదక్ లోక్‌సభ సీటు బాధ్యతలు అప్పగించింది. ఈ నియోజకవర్గ పరిధిలో కూడా ఒక్క మెదక్ సెగ్మెంటులో మాత్రమే కాంగ్రెస్ గెలిచింది. మిగిలిన ఆరు చోట్ల భారాస అభ్యర్థులే విజయం సాధించారు. భారాసకు 6.68 లక్షల ఓట్లు, కాంగ్రెస్‌కు 4.2 లక్షలు, భాజపాకు 2.2 లక్షల ఓట్లు వచ్చాయి. పైగా భారాసకు అత్యధిక మెజార్టీ వచ్చే సిద్దిపేట, గజ్వేల్ అసెంబ్లీ స్థానాలు ఈ లోక్‌సభ పరిధిలోనివే. ఈ క్రమంలో కొండా సురేఖ విజయం కోసం శ్రమిస్తున్నారు.
ఖమ్మం సీటుకు ముగ్గురు మంత్రుల బలం
చివరి నిమిషంలో ఖరారైన ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రఘురాంరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మంత్రులు తుమ్మల, పొంగులేటి హాజరయ్యారు. ముందే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఉప ముఖ్యమంత్రి భట్టి హాజరు కాలేదని తెలిసింది. ఖమ్మం అభ్యర్థి విషయంలో భట్టి, పొంగులేటి మధ్య చివరి వరకు పోటీ నెలకొనగా.. పొంగులేటి సూచించిన ఆయన వియ్యంకుడు రఘురాంరెడ్డికే టికెట్ దక్కింది. ఈ నేపథ్యంలో ఖమ్మం లోక్‌సభ పరిధిలో మంత్రులంతా కలిసి చేసే ప్రచారానికి ప్రాధాన్యం ఉంది. రాష్ట్రంలో ఒక లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఉప ముఖ్యమంత్రి, కీలక శాఖలు చూస్తున్న ఇద్దరు మంత్రులు ఉన్నది ఖమ్మం జిల్లాలోనే కావడం బలం చేకూర్చే అంశం. మొన్నటి ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ హస్తానికే ఆధిక్యం వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీల్లో కొన్నింటిని అమలు చేసింది. వీటిని సానుకూలంగా మలుచుకునేలా ప్రచారం, ఇతర పార్టీల నాయకుల చేరికలతో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తున్న నాయకులు.. ఈ ఎన్నికల్లో ఎన్ని సీట్లు సాధిస్తారో చూడాల్సి ఉంది.
ఇంటా.. బయటా గెలిచేందుకు..
ఇతర నియోజకవర్గాల బాధ్యతలు నిర్వర్తిస్తున్న మంత్రులు తమ సొంత నియోజకవర్గాలనూ విస్మరించకుండా రెండింటిపైనా దృష్టి కేంద్రీకరించారు. కొందరు మంత్రులు రాష్ట్రంలో పర్యటనలు కూడా చేస్తున్నారు. జహీరాబాద్ లోక్‌సభ స్థానానికి ఇన్‌ఛార్జిగా ఉన్న దామోదర్ రాజనరసింహ మెదక్ లోక్‌సభ స్థానంలోనూ సమన్వయం చేస్తున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ పరిధిలో రెండో స్థానంలో నిలిచిన భారాస కంటే కాంగ్రెస్‌కు 19 వేల ఓట్లు ఎక్కువ వచ్చాయి. మిగిలిన మంత్రులు కూడా తమకు అప్పగించినవాటితో పాటు.. తాము తోడ్పాటు అందించగలిగిన నియోజకవర్గాలపైనా దృష్టి పెట్టారు. మిగిలిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి (నల్గొండ), పొంగులేటి శ్రీనివాసరెడ్డి (ఖమ్మం), శ్రీధర్‌బాబు (పెద్దపల్లి), తుమ్మల నాగేశ్వరరావు (మహబూబాబాద్), కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (సికింద్రాబాద్), జూపల్లి కృష్ణారావు (నాగర్ కర్నూల్), పొన్నం ప్రభాకర్ (కరీంనగర్) ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి (నిజామాబాద్), ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి (వరంగల్), కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (భువనగిరి) ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి (చేవెళ్ల), మాజీ ఎమ్మెల్యేలు సంపత్‌కుమార్ (మహబూబ్‌నగర్), మైనంపల్లి హనుమంతరావు (మల్కాజిగిరి) ఆయా నియోజకవర్గాల బాధ్యతలు చూస్తున్నారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి ఒబేదుల్లా కొత్వాల్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు.

# తెలంగాణ బరిలో తమిళ పార్టీ

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో :
. తమిళనాడులో బహుజనులు, దళితుల హక్కుల కోసం విడుతలై చిరుతైగల్ కట్చి నాలుగు దశాబ్దాలుగా పోరాడుతోంది. గతంలో ఆ పార్టీకి దళిత్ పాంథర్స్ ఇండియాగా పేరుంది. వీసీకే పార్టీ అధ్యక్షుడిగా తిరుమావలన్ కొనసాగుతున్నారు. ఇక తమిళనాడులో డీఎంకే పార్టీతో వీసీకే పొత్తు కుదుర్చుకుంది. పొత్తులో భాగంగా డీఎంకే అగ్రనేతలు వీసీకే పార్టీకి రెండు లోక్‌సభ స్థానాలను కేటాయించారు. మరోవైపు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్రంలోని అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులను నిలిపినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మందా ప్రభాకర్ తెలిపారు.

## మాదిగలను మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పండి: స్వాతంత్ర అభ్యర్థి కొంకటి లింగమూర్తి



అక్షరవిజేత మంథని ప్రతినిధి :-
పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మాదిగలంతా ఏకమై మనకు హామీలు ఇచ్చి మోసం చేసిన పార్టీల కు బుద్ధి చెప్పాలని స్వతంత్ర అభ్యర్థి కొంకటి లింగమూర్తి మాదిగ పిలుపునిచ్చారు శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాదిగలను మోసం చేశాయని మాదిగ రిజర్వేషన్ చేస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారే తప్ప హామీలు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రధాని మోడీ మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే మాదిగ రిజర్వేషన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చాడని కాంగ్రెస్ పార్టీ ఉషా మెహర కమిషన్ వేసి కమిషన్ రిపోర్ట్ మాదిగ ఉపకులాలకు అనుకూలంగా ఇచ్చిన కాంగ్రెస్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉప కులాలను మోసం చేశారని ఆయన వాపోయారు. బిఆర్ఎస్ దళిత ముఖ్యమంత్రి చేస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని కేసీఆర్ మాయమాటలు చెప్పి మోసం చేశారని ఆయన ఎద్దవా చేశారు. కాబట్టి దళితులను మోసం చేసిన పార్టీలను పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు.

## ఇంటింటికి ప్రచారం నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
జుక్కల్ మండల కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ కు మద్దతుగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ఆగస్టు 15 లోపు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అసుపత్వార్ వినోద్, కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్ మండల అధ్యక్షుడు సంజు పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మనోహర్, ఇమ్రాన్ ఖాన్, మాజీ సర్పంచ్ అనిల్, విటల్, సాయిలు., అనీల్ సెట్ , అనిల్ , కే సాయిలు , కండె రావు , తుకారాం పటేల్ , అరుణ్, రోషన్ ,సాయినాథ్ , కృష్ణ , మారుతీ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ని కలిసిన పసుపులేటి



అక్షర విజేత. కల్లూరు
సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కల్లూరు మండలం కిష్టయ్య బంజర గ్రామం( కాంగ్రెస్ బూత్ కమిటీ) కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎమ్మెల్యే గారిని మర్యాద మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది గ్రామ సమస్యలు గ్రామానికి డెవలప్మెంట్ నిధులు మంజూరు చేయాలని గ్రామ పెద్దలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు గారు పసుపులేటి శ్రీను. జగం నరసింహారావు. కంభంపాటి పుల్లాచారి రామడుగు పురుషోత్తం వాడపల్లి శ్రీను. భూక్యా బాలకృష్ణ.పసుపులేటి శివ జగం నరేష్.సతెనపల్లి శ్రీరాములు. భూక్య బాలకృష్ణ.ఎల్లంకి సూర్యం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# నిబంధనలకు విరుద్ధంగా మంజీరా నదిలో ఇసుక త్రవ్వకాలు.. ముడుపుల తో సరిపెట్టుకుంటున్న సంబంధిత శాఖ అధికారులు





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
2021 లో 28 కోట్ల రూపాయలు వెచ్చించి కామారెడ్డి జిల్లా బీర్కూర్ మంజీరా నదిలో చెక్ డ్యాం ఏర్పాటు చేసి మంజీరా పర్యాయక ప్రాంతంలో భూగర్భ జలాలను పెంపొందించాలని లక్ష్యంతో మంజూరైన చెక్ డాం నిర్మాణం పనులు ఇంకా నత్త నడకన కొనసాగుతుండగా, మరో పక్క జిల్లా కలెక్టర్ ఇసుక కమిటీ ఇచ్చిన నిబంధనలను ఇసుక బకాసుర్లు తుంగల తొక్కి ఇష్ట రాజ్యాంగ మంజీరా నదిలో త్రవ్వకాలు సాగుతున్నాయి. వాస్తవానికి చెక్ డాం పేరిట ఖనిజ అభివృద్ధి సంస్థ నాలుగేళ్ల క్రితం మంజీరా నదిలో ఆరు ఇసుక క్వారీలను ఏర్పాటు చేసింది. ఈ ఆరు ఇసుక క్వారీల నుంచి ఒక లక్ష 31 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ కమిటీ ఆదేశించింది. నాలుగేళ్లుగా మంజీరా నది నుంచి నాలుగు రెట్టింపు లో ఇసుకను తరలించకపోయినా, మళ్లీ ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులు కాసులకు కక్కుర్తి పడి మంజీరా నదిలో ఇసుక ఇసుక తవ్వకాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుంటే వారు అటువైపు అడుగులు వేయకుండా ఇసుక బకాసుర్లకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికే మంజీరా నదిలో భారీ ఎత్తున గత గులాబీ పాలకులు, వారి అనుచరులు, వారి కుటుంబ సభ్యులు కోట్లాది రూపాయల విలువచేసే ఇసుకను తరలించుకోబోయరు. ఈ ప్రభావం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏర్పడింది. మంజీరా నదిలో ఇసుక మాయం కావడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒకేసారి భూగర్భ జలాలు అడుగంటిపయాయి. ఇప్పటికే ధర్పల్లి, జక్రంపల్లి, గాంధారి, ఆర్మూర్, కమ్మర్పల్లి, వేల్పూర్, పిట్లం, నిజం సాగర్ మండలాల్లో పంటలు ఎండిపోయాయి. ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో బోర్లా ఆధారంతో రైతులు సాగు చేస్తున్న పంటలన్నీ ఎండిపోయిన. అయినా పాలకులకు చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదు. ఒక దిక్కు అన్నదాత భూగర్భ జలాలు తగ్గి బోర్లు ఎత్తివేయడంతో వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు చేతికి రాకుండా పోయాయి. అయినప్పటికీ పాలకులు మంజీరా నదిలో ఇసుక బకాసుర్లకు అండగా నిలుస్తున్నారు. నాలుగు నెలలపాటు మంజీరా నదిలో ఇసుక తవ్వకాలు నిలిచిపోయాయి. నాలుగు నెలల పాటు గంగమ్మ తల్లి ఊపిరిపించుకుంది. మళ్లీ ఇసుక బకాసుర్లు మంజీరా నదిపై పడ్డారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మంజీరా నదిలో ఇసుక తవ్వకాలు జరుగుతుంటే ఖనిజాభివృద్ధి సంస్థ, రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ శాఖ, పోలీస్ శాఖ, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే మంజీరా నదిలో ఇసుకంత తరలించకపోవడంతో కేవలం మట్టి మాత్రమే మిగిలింది. ఆ మట్టిని కూడా ఇసుక బకాసుర్లు వదలడం లేదు. వాస్తవానికి మంజీరా నది ఒడ్డున గత ఇసుక క్వారీ నిర్వాహకులు నిర్వహిస్తున్న స్టాక్ పాయింట్ నుంచి ఇసుకను తరలించాలని నిబంధనలు ఉన్న, వాటిని పక్కకు పెట్టి రాత్రి వేళలో, పగటి వేళలో దర్జాగా మంజీరా నదిలో నిబంధనకు విరుద్ధంగా ఐదు మీటర్ల నుంచి పది మీటర్ల పైగా లోతుతో త్రవ్వకలు జరుపుతున్నారు. బీర్కూర్ మంజీరా నది అంటేనే కొంతమంది అధికారులకు, కొంతమంది పత్రిక ప్రతినిధులకు ఒక బంగారు గనిగా భావిస్తుంటారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక మాఫియా ఇసుక క్వారీ వద్దకు వచ్చిన అధికారులకు, పత్రిక ప్రతినిధులకు ఎంతో కొంత చేతులు తడిపి తమ పన్నితను చేసుకుంటూ పోతున్నారు. ఇక ఉన్నత అధికారులకు, పాలకులకు చెప్పనవసరం లేదు ఎప్పటికప్పుడు పక్షం రోజులకు ఒకసారి ఎవరికి వారికి కబుర్లు కాదు సంచులే చేరుతున్నాయి. ఇంకా ఇసుక అక్రమ తవ్వకాలను, అక్రమ రవాణాను అడ్డుకునేది ఎవరు?

# నరేంద్ర మోడీ పాలన దేశానికి చాలా అవసరం

### కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థి నీ గెలిపించాలి


### కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీతి నిజాయితీపరుడు

### బిజెపి సీనియర్ నాయకుడు దర్జీ జ్ఞానేశ్వర్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
దేశానికి నరేంద్ర మోడీ పరిపాలన ప్రస్తుత పరిస్థితిలో చాలా అవసరమని బిజెపి సీనియర్ నాయకుడు దర్జీ జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం బిజెపి సీనియర్ నాయకుడు దర్జీ జ్ఞానేశ్వర్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీతి నిజాయితీపరుడని, అవినీతి మచ్చలేని నాయకుడని కొనియాడారు. ప్రపంచంలో దేశాన్ని అగ్రభాగాన నిలిపిన అలుపెరుగని నాయకుడు నరేంద్ర మోడీ అని, ఆయన పరిపాలన దేశానికి చాలా అవసరమని అన్నారు. హిందువుల చిరకాల కోరిక అయిన రామ మందిరం నిర్మాణం నరేంద్ర మోడీ తోనే సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి ధైర్యం చెప్పడమే కాకుండా వ్యాక్సిన్ తయారు చేసి ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేసుకునే విధంగా మోడీ చూశాడని అన్నారు. ప్రపంచంలో భారతదేశం ఆర్థికంగా ఐదవ స్థానంలో ఉందని, త్వరలో మోడీ ఆధ్వర్యంలో మూడవ స్థానానికి చేరుకుంటుందని అన్నారు.

# రోడ్డు ప్రమాదం ఒకరు మృతి ...ఒకరికి తీవ్ర గాయాలు





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
బాన్సువాడ మండల పరిధిలోని బస్ డిపో దగ్గర శుక్రవారం రాత్రి 10:30 కు రోడ్డు ప్రమాదం జరిగింది. ఇద్దరు యువకులు తన మిత్రుని పిల్లలకి ఆరోగ్యం బాగాలేదని హాస్పిటల్ నుండి ద్విచక్ర వాహనంపై వెళ్లి ఆసుపత్రిలో పలకరించి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం. వివరాలు వాళ్ళకి వెళితే... నర్సిల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామం చెందిన సాయికుమార్, బీర్కూరు మండలం చించోల్లి గ్రామం చెందిన మారుతి వరుసకు ఇద్దరు మామ అల్లు అవుతారు. శుక్రవారం రాత్రి వారి మిత్రుడు రమేష్ కుమార్తె అనారోగ్యంతో ఆసుత్రిలో ఉండగా , మామ అల్లుళ్ళు ఆ చిన్నారిని పలకరించడానికి వెళ్లి తిరిగి వస్తుండగా, బాన్సువాడ బస్ డిపో దగ్గర వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది, ద్విచక్ర వాహనంపై ఉన్న సాయికుమార్, మారుతి కింద పడడంతో, వెనకాల నుంచి వస్తున్న లారీ వీరి కాళ్లపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలకు గురయ్యారు. సాయికుమార్ నాచుపల్లి గ్రామానికి చెందిన యువకుడు తీవ్ర గాయాలతో ఐసీయూలో ఉండగా ,మారుతి అనే వ్యక్తి 34 హైదరాబాద్ చికిత్స నిమిత్తం వెళుతుండగా తుఫాన్ గ్రామం మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల నుంచి అందిన సమాచారం. బాన్సువాడ పోలీసులు ప్రమాదానికి జరిగిన కారణాలను తెలుసుకుంటున్నారు.

విజేత
ఆదివారం ఏప్రిల్ 28,2024
హైదరాబాద్
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION



## మున్నీ బార్ లో చోరి... సీసీ కెమెరాలో రికార్డ్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని మున్నీ బార్ రెస్టారెంట్ లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దొంగలోపలికి చొరబడి దొంగతనానికి పాల్పడ్డాడు. కౌంటర్ లో ఉన్న మూడు లక్షల నగదును దోచుకెళ్ళడు. ఈ దొంగతనమంతా సీసీ పూటేజ్ లో రికార్డ్ అయ్యాయి. శనివారం బార్ యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫింగర్ ప్రింట్ నిపుణుల ఆధ్వర్యంలో తణిఖీలు చేపట్టారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాగజ్ నగర్ లో పలు చోట్ల చోరీలు





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన తోట శోభ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడి నాలుగు తులాల బంగారం, 50వేల రూపాయలు నగదును తీసుకెళ్ళారు. పోలీస్ డిపార్ట్మెంట్ చెందిన ఖాజా హబీబుద్దేన్ ఇంట్లో, కాపు వాడకు చెందిన బాబా ఖాన్ కిరాణం షాపులో దొంగతనానికి యత్నించారు. డాగ్స్ స్కాడ్ తో కాగజ్ నగర్ డీఎస్సి కరుణాకర్, సిఐలు, ఎస్ఐలు తనిఖీలు చేపట్టారు.

## మాదిగలు నరేంద్ర మోడీ రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది

### మాదిగలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

### మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్



మాదిగలు మాదిగ ఉపకులాలు నరేంద్ర మోడీకి అండగా ఉండి కమలం పువ్వు పైన ఓటేసి మన చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి అయిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ అన్నారు. శనివారం పి ఆనంద్ వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని అల్లిపూర్, హరిదాస్ పల్లి , గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కెరెల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కి ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానే నర్సింలు మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు ఆనంద్, సాయి ,ఎమ్మార్పీఎస్ నాయకులు శేఖర్, నరసింహ, బిజెపి నాయకులు బాలకృష్ణ, చంటి, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ఓటేస్తే ప్రమాదంలో పడిపోతాం భారత రాజ్యాంగాన్ని మారుస్తారంట

# మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పార్లమెం బీట్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ గారికి మద్దతుగా ఈరోజు బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు, నాగారం, సోమేశ్వర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించిన బిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసి మాజీ అధ్యక్షులు చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి గారు.
వెంట ఉన్న రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు డి అంజిరెడ్డి, మండలాధ్యక్షురాలు శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, మాజీ ఎ ఏం సి చైర్మన్ నెర్రె నర్సింహులు, నాయకులు దొడ్ల వెంకట్రామిరెడ్డి,
ఎజాజ్, బుడ్మి సొసైటీ చైర్మన్ గంగుల గంగారాం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు.
ఈసందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ
నాలుగు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికలలో బాన్సువాడ నియోజకవర్గం నుండి పోచారం శ్రీనివాసరెడ్డి కి మంచి మెజారిటీ ఇచ్చారు.
అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ గారికి కూడా మనమందరం మద్దతు తెలిపి మంచి మెజారిటీతో గెలిపించాలి.
మన బాన్సువాడ నియోజకవర్గంలోబీ అర్ ఎస్ పార్టీ గెలిచినా రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చింది.
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయింది. డిసెంబర్ 9 అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఎవరికైనా వచ్చిందా అని రైతన్నలను అడుగుతున్నా.
రైతుబంధు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు.
అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 ఇస్తామన్నారు. 24 గంటల కరంటు ఇస్తామన్నారు.
సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ ఇస్తాం, 200 యూనిట్ల వరకు కరంటు ఫ్రి అన్నారు. ఏవి లేవు.
కాలేజీ లకు వెళ్ళుతున్న యువతులకు స్కూటీలు ఇస్తామన్నారు, ఇప్పటి వరకు ఇవ్వలేదు.
వాళ్ళు అమలు చేస్తున్న ఏకైక హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఖర్చు %=జ% భరిస్తుంది కాబట్టి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకంతో ప్రభుత్వానికి ఖర్చు లేదు, ఉద్దెర పథకం అన్నమాట.
ఆర్టీసి కి నష్టాలు వస్తున్నాయనే సాకుతో ఎన్నికలు అయిపోగానే ఈ ఉచిత ప్రయాణంను ఎత్తివేస్తారు.
రద్దీకి అనుగుణంగా అవసరమైనన్ని బస్సులను ఏర్పాటు చేయకపోవడంతో ప్రస్తుతం మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. సీట్ల కోసం నిత్యం గొడవలు జరుగుతున్నాయి. మగవారికి అసలు బస్సులో చోటు ఉండడం లేదు.
ఉచిత ప్రయాణం పథకంతో బస్సులలో రద్దీ పెరుగుతదని తెలిసినా బస్సుల సంఖ్యను పెంచడం లేదు.
కేసీఆర్ గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదలకు ఠంచనుగా పెన్షన్లు వచ్చేవి.
రైతుబంధు డబ్బులు సమయానికి రైతుల బ్యాంకు అకౌంట్లలో వేసేవారు. పెళ్ళైన రెండు నెలలోనే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం లక్షా నూటపదహార్లు అందేవి.
తొమ్మిదేళ్లు 24 గంటలు కరంటు ఉండేది. ఇప్పుడు రోజు కరంటు పోతుంది. ఎందుకు పోతుందో ప్రజలు ఆలోచించాలి
రాష్ట్రంలో ఇరవై లక్షల ఎకరాల పంటలు ఎండిపోయాయి.

ఉన్న నీటిని సక్రమంగా వాడుకునే తెలివి లేక పంటలు ఎండబెట్టారు.
తొమ్మిది సంవత్సరాలలో రాష్ట్రంలో ఏనాడూ పంటలు ఎండిపోలేదు.
కేసీఆర్ గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు అన్ని పథకాలు సమయానికి అందేవి.
ప్రజలు ఆలోచన చేయాలి. పరిపాలన దక్షత లేకపోతే ఏం జరుగుతుందో అని.
ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్ నాయకులకు చేతకావడం లేదు.
ప్రభుత్వంలో చేతకాని ముఖ్యమంత్రి, మంత్రులు ఉన్నారు. వీళ్ళవి మాటలు తప్ప చేతలు లేవు.
ఆగస్టు 15 లోగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయినా దేవుళ్ళ మీద ఒట్లు పెడుతున్నడు.
మీకు మనసులో నిజంగా ఇచ్చే ఉద్దేశ్యమే ఉంటే దేవుళ్ళ మీద ఓట్లు వేయాల్సిన అవసరం లేదు.
డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ ఇవ్వలేదు.
కేసీఆర్ గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పోచారం శ్రీనివాసరెడ్డి గారు గ్రామగ్రామాన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళను ఇచ్చారు.
రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పథకాన్ని అమలు చేయలేదు.
పేదలకు పథకాలను అమలు చేసే మగాడు కేసీఆర్ గారు మాత్రమే. మళ్ళీ కేసీఆర్ గారు వస్తేనే రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుంది.
బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కలిసిపోయాయి. బిజెపి కి ఓటు వేస్తే కాంగ్రెస్ కు, కాంగ్రెస్ కు ఓటు వేస్తే బిజేపి కి వెళ్ళే పరిస్థితి ఉన్నది.
రాష్ట్రంలో బీ ఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది. అందుకే మనమందరం బీ ఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలి.
బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో పోచారం శ్రీనివాసరెడ్డి గారు స్పీకర్ హెూదాలో బాన్సువాడ నియోజకవర్గానికి పుష్కలంగా నిధులను తెచ్చి పనులను మంజూరు చేయించారు.
అభివృద్ధి పనుల కోసం తెచ్చిన నిధులను ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారు. పనులను క్యాన్సిల్ చేయిస్తున్నారు.
ప్రజలు బాగుపడడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేదు.
మన గ్రామాలలో తిరిగి అభివృద్ధి పనులు నడవాలంటే బీ ఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలి.
బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఎంపీ లుగా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది.
పదేళ్ళు ఎం పి గా పనిచేసి ఇప్పుడు అభ్యర్థిగా ఉన్న బిబి పాటిల్ ఏ అభివృద్ధి పనులు చేయలేదు.
అంతకు ముందు అయిదేళ్ళు ఎం పి గా పనిచేసిన కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కూడా ఏం పని చేయలేదు.
పదిహేను సంవత్సరాలు ఏ పని చేయని వాళ్ళకు మనం ఎందుకు ఓటు వెయ్యాలి.
గాలి అనీల్ కుమార్ బిసి బిడ్డ. అందరం కలిసి బలహీన వర్గాల బిడ్డను బారీ మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి.

# అరాచక పాలన అంతం కూటమి పంతం



అక్షర విజేత గోపాలపట్నం:: గడచిన ఐదేళ్ల కాలంలో ధరలు, పన్నులు, ఒక్కో కుటుంబంపై పది లక్షల వరకు భారం మోపిందని, వైసీపీ ప్రభుత్వం పాలనలో ల్యాండ్ మైనింగ్, అక్రమఇసుకవ్యాపారం, విచ్చలవిడిగా డ్రగ్స్ వాడకం, ఎర్రచందనం స్మగ్లింగ్ విపరీతంగా పెరిగిపోయిందని విశాఖ పశ్చిమ నియోజకవర్గం కూటమి అసెంబ్లీ అభ్యర్థి గణబాబు ఆరోపించారు, శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కూటమి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విషపూరితమైన నాశరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యం పాడు చేసి ప్రజల ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని, వైసీపీ పాలనలో పదిసార్లు విద్యుత్తు చార్జీలు పెంచినందుకు,అన్న క్యాంటీన్లో మూసివేయించినందుకు అంతేకాకుండా మద్యనిషేధం తరువాతే ఓట్లు అడుగుతానని మోసపూరితమైన అనేక వాగ్దానాలు చేసి ముఖ్యమంత్రి పీటమెక్కిన వైసీపీ ప్రభుత్వం పై చార్జి షీటు వేస్తున్నామని ప్రజలందరూ దీన్ని గ్రహించి అర్థం చేసుకుని తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల కూటమికి మద్దతు పలకాలన్నారు, అలాగే ఒకటవ తేదీనే పెంక్షన్ ఇంటింటికి వెళ్లి అందించాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఇచ్చే అవకాశం ఉన్న కావాలని అధికారులు జాప్యం చేస్తున్నారని పెన్షన్లు ఇంటింటికి వెళ్లి అందివ్వాలని అధికారులను కోరారు, ఈ కార్యక్రమంలో ముందుగా “అరాచక పాలన అంతయ కూటమి పంతం”అనే కరపత్రాన్ని కూటమి నాయకులతో కలిసి గణబాబు ఆవిష్కరించారు, కార్యక్రమంలో జనసేన నాయకురాలు అంగా ప్రశాంతి, బిజెపి నియోజకవర్గ అధ్యక్షుడు దాడి రమేష్, టిడిపి కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, దాడి రమేష్, శరగడం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

తెలంగాణ సాధన లక్ష్యంగా ఏర్పడి, కోట్ల ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి భారత రాష్ట్ర సమితి (నాటి తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు.బీఆర్ఎస్ ఆవిర్భావ సందర్భంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మంథని వాసికి అరుదైన గౌరవం -ఎస్ వి ఆర్ వెంకటేష్ కు గౌరవ డాక్టరేట్




అక్షరవిజేత మంథని ప్రతినిధి :-

మంథని పట్టణానికి చెందిన వేల్పుల వెంకటేష్ కు అరుదైన గౌరవం లభించింది. శనివారం యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ నైజీరియా వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. తమిళనాడు ఊటీలోని గేమ్ పార్క్ గ్రాండ్ హొటల్లో డాక్టరేట్ ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గోపికృష్ణన్ పాల్గొన్నారు. సీనియర్ రేడియాలజిస్ట్, కల్పవృక్షం ట్రస్ట్ ఫౌండర్ భానుప్రియ ఘనంగా సత్కరించి డాక్టరేట్లను అందించారు.సామాజిక సేవ, భక్తి గీతాలు, సొంత రచనలతో పాటలు రాయడం, పాడడం తో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసినందుకు సంతోషంగా ఉందని, డాక్టరేట్ మరింత బాధ్యత పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఎస్ వి ఆర్ వెంకటేష్ కు డాక్టరేట్ రావడం పట్ల మంథని పట్టణానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభాకర్ రావు దశదినకర్మకు హాజరైన పుతుంబాక కృష్ణ ప్రసాద్



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవరకొండ రవి సోదరుడు దేవరకొండ ప్రభాకర్ రావు ( విశ్రాంత రైల్వేమొఖర్థం ) దశదినకర్మ కార్యక్రమంలో శనివారం మాజీ పోలీసు గృహ నిర్మాణ శాఖ చైర్మన్ పుతుం బాక కృష్ణ ప్రసాద్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో మీడియా మిత్రులు పసుపులేటి శ్రీనివాసరావు (ప్రజాపాలన) వేల్పుల మొహంతు బాబు, (అక్షర విజేత)ఆకుల నాగేశ్వరావు, గద్దల శ్రీనివాసరావు, లింగాల నాగేశ్వరావు కడియం శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు దోమందుల సామేలు, పగిడిపల్లి యేసు రత్నం, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# చేవెళ్ల గడ్డ బిజెపి పార్టీ అడ్డ - దేశానికి మోడీ పాలన శ్రీరామరక్ష

### చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

### నవాబ్ పెట్ మండల బిజెపి పార్టీ కార్యదర్శి సిహెచ్ శివ

చేవెళ్ల గడ్డ బిజెపి పార్టీ అడ్డా అని నవాబ్ పెట్ మండల బిజెపి పార్టీ కార్యదర్శి సిహెచ్ శివ అన్నారు. శనివారం నవాబుపేట్ మండల బిజెపి పార్టీ కార్యదర్శి సిహెచ్ శివ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ భారతదేశానికి నరేంద్ర మోడీ పాలన శ్రీరామరక్ష అని అన్నారు. ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల బిజెపి పార్టీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి గ్రామ పంచాయతీ అకౌంట్ లో నేరుగా డబ్బులు వేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుపడుతుందని నమ్మిన మహానుభావుడు నరేంద్ర మోడీ నమ్మిన మహానుభావుడు నరేంద్ర మోడీ అని అన్నారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచిత బియ్యాన్ని అందించిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. మోడీ పాలనలో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి అయిన డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అవినీతిపరుడని, కోళ్ల, దాన కుంభకోణంలో కూరుకున్న వ్యక్తి అని అన్నారు. అలాంటి వ్యక్తిని చేవెళ్ల ఎంపీ నియోజకవర్గ ప్రజలు చీదరించుకుంటున్నారని ఘాటుగా స్పందించారు. నవాబు పేట్ మండలం నుండి చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ ఇస్తామని అన్నారు.



# బిఆర్ఎస్ నుంచి బిజెపిలోకి వలసలు

### బిజెపి పార్టీలో చేరిన పెద్దిమడుగు మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి

### వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ విశ్వజిత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, దేశం లో జరుగుతున్న అభివృద్ధి చూసి పార్టీలోకి భారీగా చేరుతున్నట్లు వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ విశ్వజిత్ రెడ్డి తెలిపారు. శనివారం వికారాబాద్ మండలం పెండ్లిమడుగు మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, గ్రామంలోని ముఖ్య నాయకులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. నియోజకవర్గంలోని ధారుర్, వికారాబాద్, కోట్ పల్లి, బంటారం, మర్పల్లి మండలాల నుంచి భారీగా చేరికలు కొనసాగుతున్నట్లు వారు తెలిపారు. ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లిన బిజెపి పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. వికారాబాద్ మండల పరిధిలోని సిద్దలూరు, కొటాలగూడ, వీరంపల్లి, పాతూరు, కామారెడ్డి గూడ, గొట్టిముక్కుల, ద్యాచారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు చూసి ఇతర పార్టీల నాయకులు ఆకర్షితులవుతున్నారన్నారు. మచ్చలేని నాయకుడిగా ఎదిగిన ఆయన గెలిస్తే వికారాబాద్ నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని



ఆయన తెలిపారు. బిజెపికి వస్తున్న ఆదరణ చూసి ఇతర పార్టీల నాయకులు ఏం చేయాలో తోచడం లేదని తెలిపారు. గ్రామాలకు వెళితే ఇతర పార్టీ నాయకులను తరిమికొట్టే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపాల్ రెడ్డి, ఇన్చార్జి సత్యనారాయణ రెడ్డి, నాయకులు చరణ్ రెడ్డి, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గొంతుకనై ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం టిఆర్ఎస్ పార్టీని స్థాపించి కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు .శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లికి నివాళులర్పించి అనంతరం ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించి, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని, భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్,ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి, జడ్పిటిసిలు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేత

ఆదివారం ఏప్రిల్ 28,2024

హైదరాబాద్






## బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం అంబేద్కర్ కూడలి సమీపానగల భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో శనివారం టిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బూత్ స్థాయి సమావేశానికి పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతంచేసూ కార్యకర్తలందరూ.సమన్వయంతోపనిచేసి నామా నాగేశ్వరరావు విజయం కోసం పాటుపడాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ కోసం ప్రాణ త్యాగాలుచేసినఅమరవీరులకు జోహార్లుఅర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావ రామకృష్ణ, మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, జెడ్పిటిసి శీలం కవిత,వైస్ ఎంపీపీ రామకోటయ్య, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు, మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, ఎంపీటీసీలు ,మాజీసర్పంచ ులు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొన్నారు

## భారీ అగ్నిప్రమాదం

అక్షర విజేత,కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి స్థానిక సాగర్ రోడ్ లో గల పసునూరి జగదీశ్వర్ చారి కి చెందిన కట్టెల మిల్లు లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో జగదీశ్వర్ చారి కి సుమారు 10లక్షల ఆస్తి నష్టం జరిగిన సంఘటన శనివారం తెల్లవారుజామున మండల కేంద్రంలో చోటుచేసుకుంది. యజమాని తెలిపిన వివరాల ప్రకారంరోజు మాదిరిగానేశుక్రవారం రాత్రి మి ల్లు బంద్ చేసి వెళ్ళామని, తెల్లవారుజామున మిల్లులో మంటలు కనిపించడంతో హుటాహుటినఅక్కడికి వెళ్లి మంటలు ఆర్పడానికి ప్రయత్నించామని తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికిసమాచారంఇవ్వగా వారు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో నలుగురు సిబ్బంది మంటలు అర్పారు అని తెలిపారు. విద్యుత్ ఘాతకం వల్లనే ప్రమాదం జరిగినట్లు మిల్లు యజమాని ప్రజలు భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఎస్సై రాజు జమిందార్ శ్రీనివాస్ రెడ్డి, సునీల్ వర్మ,భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## తల్లాడలో చెక్ పోస్ట్ ను పరిశీలించిన వైరా సీఐ నునావత్ సాగర్.



అక్షర విజేత తల్లాడ:
దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తల్లాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్లూరుకు వెళ్లే రోడ్డులో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. తల్లాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్లూరుకు వెళ్లే రోడ్డులో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆ చెక్ పోస్ట్ ను వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ నునావత్ సాగర్ పరిశీలించారు. అనంతరం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. మండుటెండలో సైతం వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని, ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. అక్రమంగా మద్యం, నగదును తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్య రాజ్, నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది ఉన్నారు.మండుటెండలో సైతం వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని, ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. అక్రమంగా మద్యం, నగదును తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్య రాజ్, నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### కొండా విశ్వేశ్వర్ రెడ్డి మచ్చలేని నాయకుడు

### వికారాబాద్ అసెంబ్లీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
భారతదేశ అభివృద్ధి బిజెపి పార్టీ, మోడీ తోనే సాధ్యమని వికారాబాద్ అసెంబ్లీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్ కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో పెద్దింటి నవీన్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి అవినీతి మచ్చలేని నాయకుడని, నీతి నిజాయితీపరుడని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అవినీతి పరుడని, కోళ్ల దాన కుంభకోణంలో కోరుకున్న వ్యక్తి అని అన్నారు. హనుమాన్ దేవాలయాన్ని పడగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే రంజిత్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు తానం నర్సింలు, బూత్ అధ్యక్షులు రామస్వామి, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం ఆర్థిక సహాయం

### ముఖ్య అనుచరులు ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో శనివారం నాడు గతవారం క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మైలారం బాలయ్య కుటుంబానికి మరియు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వార్డు నెంబర్ మీసాల రాజుకు కలిపి ఒక్కొక్కరికి 5000 రూ"ఆర్థిక సహాయం రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం ముఖ్య అనుచరులు ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్,వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మీసాల మోహన్ ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అదేవిధంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సహాయం చేస్తూ వారిని ఆదుకోవడంలో జూపల్లి కృష్ణారావు ఎప్పుడు ముందుంటారని వారు అన్నారు. ఆర్థిక సహాయం పొందిన వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల కురుమయ్య,ఉడుత కురుమయ్య,గోవుల నాగరాజు,సగణమోని జగదీష్,మీసాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



అక్షర విజేత, రాయికల్ :
యాదవులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని యాదవ సంఘం మండల అధ్యక్షులు వాసరి రవి యాదవ్,ప్రధాన కార్యదర్శి లాల్చావుల రాజేష్ యాదవ్ అన్నారు.రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్,లలిత ల కుమార్తె భూషణవేణి వైష్ణవి స్థానిక మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసించి ఎం.పీ.సీ లో1000 మార్కులకు గాను 983 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది.దీనికి గాను మధ్య తరగతి కుటుంబం లో పుట్టి ఇటిక్యాల ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాలలో విద్యనభ్యసించి గ్రామ,మండల,జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేసిన వైష్ణవి ని రాయికల్ మండల యాదవ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.అనంతరం భగవద్గీతను అందజేసి విద్యార్థిని ని అభినందిస్తూ, వైష్ణవి చదువుకు ప్రోత్సహించిన తల్లితండ్రుల ను,ఉపాధ్యాయులను ప్రశంసించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి ప్రభుత్వ విద్యాసంస్థలో చదివి రాష్ట్రస్థాయిలో విద్యార్థిని రాణించడం శుభ పరిణామం అని,విద్యార్థులు,యువకులు ఆమెను ఆదర్శంగా తీసుకోనీ మంచి ఉన్నత హోదాలు పొందాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు వేల్పుల స్వామి యాదవ్,మండల నాయకులు ఆసరి మల్లేష్ యాదవ్,గడ్డం మల్లారెడ్డి యాదవ్,బుసనవెని శ్రీనివాస్ యాదవ్,బుసనవెని రమేష్ యాదవ్,బుసనవెని గంగరాజం,కొక్కెర చంద్ర శేఖర్ యాదవ్,నల్ల గంగా రెడ్డి యాదవ్,కొక్కెర రాజు యాదవ్,నేతుల రాజేందర్ యాదవ్,ముక్కెర బీమయ్య యాదవ్,ఉపాధ్యాయులు ఏద్దండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎస్ సాధించిన బుద్ధి అఖిల్ సత్కరిచ్చిన ఎమ్మెల్సీ



అక్షర విజేత కొండపాక
కొండపాక కు చెందిన సివిల్ ర్యాంకర్ బుద్ధి అఖిల్ ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి శనివారం కొండపాక లోని ఆయన స్వగృహం గృహంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అఖిల్ ఎంపిక కావడం గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా ఉంటుందన్నారు. యువత తాము ఎంచుకున్న లక్ష్యం సాధించడానికి కష్టపడి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు గారి ఇంద్రసేనారెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్రా భాస్కర్ రెడ్డి , కొండపాక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నర్రా జైపాల్ రెడ్డి , వరాలు, పి ఆర్ టి యు నాయకులు వెంకటరమణ, తిరుపతి పాల్గొన్నారు.

# బాసరలో అంబేద్కర్ సంఘం నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర
బాసరలో ఎస్సీ మాల నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి తర్వాత బాసరలో ఎస్సీ మాల నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి తర్వాత నూతనంగా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది పెదమాల లాలొల్ల దేరావు అధ్యక్షుడు కొరారి భూమన్న క్యాషియర్ అల్లం అనిల్ సభ్యులు అమూల్ మహేష్ సంజు శీను దేవరావు భూమేష్ దేవన్న రాజమణి అంబేద్కర్ కమిటీ సంఘం నుండి నూతనంగా ఎన్నుకోబడ్డ సభ్యులు


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం ఏప్రిల్ 28,2024
హైదరాబాద్

## ఆయిల్ ఫామ్ సాగులో మొదటి మూడు సంవత్సరాల కాలంలో అంతర పంటలు వేసుకొని రైతులు అదనపు ఆదాయం పొందవచ్చు -మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్:-(మార్కుక్ )
ఆయిల్ ఫామ్ సాగులో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పూల గుత్తులను తీయు విధానం పై మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో సుధాకర్ రెడ్డి ఆయిల్ ఫామ్ లో మండల రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ మాట్లాడుతూ భారత వంటనూనె పరిశ్రమ అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత నాలుగవ అతిపెద్ద పరిశ్రమ, పామాయిల్ ను బేకరీ ఉత్పత్తుల, తయారీకి గృహ అవసరాలకు వినియోగిస్తారు. ఒక ఎకరా వరి సాగుకు అవసరమైన నీటితో 4 ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేశారు. రైతులు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. వాతావరణాన్ని బట్టి మొక్కల పాదులలో తగినంత తేమ ఉండేలా నీరు అందించాలని నీటి కొరత వలన ఆకుల ఉత్పత్తి తగ్గి పెరుగుదల సన్నగిల్లి తదుపరి కాలంలో ఎక్కువ మగ పుష్పాలు వచ్చి తద్వారా దిగుబడి తగ్గిపోతుందని సూచించారు. సిద్దిపేట జిల్లా ఆయిల్ ఫామ్ డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ చెట్టు నాటిన 14 నెలల నుండి పూతకు వస్తాయని చెట్టు తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది నీరు పోషకాలు గ్రహించి చెట్టు బాగా పెరగాలంటే ఈ పూలగుతులను వెంటనే తుంచివేయాలని సూచించారు. ఈ పుగుత్తులను మొక్క నాటిన నుండి 30 నెలలు వచ్చేంతవరకు తీసివేస్తూ ఉండాలి. వీటి సాగుకు నీళ్లు సమృద్ధిగా ఉండాలి రోజుకు ఒక మొక్కకు దాదాపు 200 లీ. నీరు అవసరం అవుతుంది.ఆయిల్ పామ్ సాగు చేసే రైతుకు ప్రతి 15 రోజులకోసారి డబ్బులు చేతికొస్తాయి. ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత ఒక్కో చెట్టు



గెలలు ఒక్కోసారి పక్వానికి వస్తుంటాయి. దీంతో ప్రతి 15 రోజులకోసారి గెలల్ని కోయాల్సి ఉంటుంది. వాటిని గంటల వ్యవధిలోనే కంపెనీకి చేర్చాలి. దీంతో దిగుబడికి తగ్గట్లు కంపెనీనే నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తుంది. దీంతో రైతులు అదనపు ఆదాయం పొందవచ్చు.

మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలో మొక్కల మధ్య దూరం ఎక్కువ కనుక తొలి 3 సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి రైతులు ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. 8 సంవత్సరాల తరువాత కోకో ,మిరియాలు వంటి అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి సౌమ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు విష్ణు వర్ధన్, రజనీకాంత్ విజయ్, రైతులు పాల్గొన్నారు.

## కంఠ మహేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్



అక్షర విజేత, మధిర
చింతకాని మండలంలోని బస్వాపురం గ్రామంలో కంఠ మహేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన గోపి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాజహాన్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలుగోన్నారు

## 114 క్వింటాల పిడిఎస్ రైస్ ను పట్టుకున్న శాంతి నగర్ పోలీసులు పిడిఎస్ బియ్యాన్ని తరలించే వారిపై కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ రితిరాజ్





అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
శాంతి నగర్ పట్టణము లోని కోయిల దిన్నే రోడ్డు నందు ఒక ఇంట్లో ప్రభుత్వం పేదలకు పంచే పిడిఎస్ బియ్యం ఉన్నట్లు నమ్మదగిన సమచారం మేరకు శాంతి నగర్ సి. ఐ కె. ఎస్ రత్నం ఆధ్వర్యంలో ఎస్సై సంతోష్ తన సిబ్బంది తో కలిసి ఆ ఇంటి పై రైడ్ చేసి పిడిఎస్ బియ్యం ను గుర్తించి నిందితుడు పై కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రితిరాజ్ అన్నారు . 117 సంచులలో 62 క్వింటాలు పిడిఎస్ బియ్యం ను, 104 సంచులలో 52 క్వింటాల పిడిఎస్ బియ్యం నూకలు (మొత్తం 221 సంచులు, 114 క్వింటాలు)ఉన్నట్లు గుర్తించి బియ్యాన్ని సీజ్ చేసి ఇంటి యజమాని నిందితుడు తెలుగు భాస్కర్ పై శాంతి నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో నిఘా ఉంచడం జరిగిందని, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం తో పాటు అందుకు కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లరాదని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.

## భానుడి భగ భగ

### జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదు

### జిల్లాలో మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు

### అత్యధికంగా ఎడపల్లి మండలంలో 45.5 డిగ్రీలు

### జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్య నిపుణులు






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలో భానుడు ప్రతాపం చూపిస్తుండంతో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుండే భానుడి ప్రతాపం మొదలవుతోంది. మధ్యాహ్నం 12 దాటితే చాలు అత్యధిక పగటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్లు అధికారులు చెప్తున్నారు. శనివారం నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలంలో మంగళవారం అత్యధికంగా 45.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. జిల్లాలో సాయంత్రం 6 గంటలైనా కాలు బయటపెట్టలేని పరిస్థితులు జిల్లా వ్యాప్తంగా నెలకొంది. భానుడు ప్రతాపం చూపిస్తుండంతో ఎండలు మండుతున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. జనం ఎండలకు తాళలేక ఇళ్లలో నుంచి బయటికి రావడం లేదు. జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు గరిష్టస్థాయికి చేరుకున్నాయి. వాతావరణంలో నాలుగు రోజులుగా అనూహ్య మార్పులు చోటు చేసుకుం టున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు లేని స్థాయి లో పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. రానున్న వారం రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రానున్న రోజుల్లో సాధారణం కన్నా 4 నుంచి 5 డిగ్రీలు మేర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడే బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు జన సంచారం లేక బోసిపోతు న్నాయి. సాయంత్రం 6 దాటినా ఎండ తీవ్రత తగ్గ డం లేదు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎండలు తీవ్రం అయిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని వైద్యులు చెప్తున్నారు. ఎండల బారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజలు ఎండలను తట్టుకోలేక చల్లని పానీయలకోసం ఎగబడుతున్నారు.తమ దప్పికను తీర్చుకోవడానికి కొబ్బరి బొండాలను, తాటి ముంజలను, జ్యూస్, మిల్క్ లాంటి పనియాలను సేవిస్తున్నారు. జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతేనే బయటికి రావాలని, వేడిమిని తట్టుకోవడానికి చల్లని పానీయాలు, ద్రవ పదార్థాలు తీసుకోవాలని జిజిహెచ్ సూపరింటెండెంట్, డాక్టర్ ప్రతిభ రాజ్ కోరారు.

# మెదక్ లో వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం






అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
ప్రజాసేవ కోసమే కలెక్టర్ పదవిని త్యజించి రాజకీయాల్లోకి వచ్చిన బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్సీ పి వెంకట్రాంరెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో మండల ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ఎంపీపీ పాండుగౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కరపత్రాలు పంచుతూ శనివారం రోజున పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ నాడు కలెక్టర్గా జిల్లాను దేశంలో అగ్రగామిగా నిలబెట్టిన ఐఏఎస్ అధికారిగా నిష్పక్షపాతంగా , నేడు మనకు మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా లభించినందుకు అఖండమైన మెజారిటీని ఇచ్చి అద్వితీయమైన గెలుపును సొంతం చేసి ఢిల్లీకి పంపి మన గల్లీలో పనులను సులువుగా చేసుకుంటానికి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటూ తన రాజకీయ జీవితాన్ని మెదక్ పార్లమెంట్ ప్రజలకు అంకితం చేస్తాడు కావున మనందరం వెంకట్రామిరెడ్డి గెలిపించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ మేడలు వంచాలంటే బి ఆర్ ఎస్ పార్టీ గెలవాలని, కెసిఆర్ నాయకత్వంలో ముందుకు పోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన ఈ కాంగ్రెస్ మేడలు వంచి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించి కాంగ్రెస్ కు తగిన బుద్ధి రాష్ట్ర ప్రజలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల పోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, ఎంపిటిసి తుమ్మల లక్ష్మీనర్సమ్మ. సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, శివార్ వెంకటాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బచ్చల జహంగీర్,తాజా మాజీ సర్పంచులు ఎర్ర బాగు అశోక్, సుధాకర్ రెడ్డి, గాయత్రి బాల్ నర్సయ్య,మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్, మాజీ వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్, మాజీ గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి,బి ఆర్ యస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గోగు పెంటయ్య, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గోగు మల్లేష్,వివిధ కమిటీల అధ్యక్షులు, నాయకులు రామ్మోహన్ రెడ్డి,గుల్లేపల్లి కిషన్ గౌడ్,కిష్టయ్య,స్వామి,బచ్చల సతీష్,భాస్కర్ గౌడ్, జహంగీర్,కర్ణాకర్, హైమద్, శేఖర్, ప్రకాష్, మధు,నరేష్, మాచయ్య, యాదగిరి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి



అక్షర విజేత కొండపాక

వేసవిలో ఆయిల్ పామ్ తోటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానవన అధికారి పండరి సూచించారు. కొండపాక మండలం బందారం గ్రామంలో రైతు వెంక రెడ్డి కి చెందిన ఆయిల్ పామ్ తోటల క్షేత్రాన్ని శనివారం వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శినితో కలిసి సందర్శించారు. తోటల సంరక్షణ కోసం పలు సూచనలు చేశారు. ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారి హరీష్, ఆయిల్‌ఫెడ్ ప్లాంట్ మానిటర్ అధికారి విజయ్, బందారం ఇంచార్జ్ ఏ ఈ ఓ అంజలి పలువురు రైతులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి ని తీర్చండి



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం జిల్లా రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామంలో చేతి పంపు చెడి పోయి చాలా రోజులు అవుతున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు స్థానికి వార్డ్ మెంబెర్ జామున కార్యదర్శి ఎన్నీ సార్లు విన్నవించినా పట్టించుకోకుండా తపించుకొని తిరుగుతున్నారు,స్థానిక ప్రజలు పంచాయతీ కార్యదర్శి కి సమస్యల పై ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదు ఇకనైనా అధికారులు స్పందించి చేతిపంపుని బాగు చేసి ప్రజలకు నీటి సౌకర్యాన్ని కల్పించాలని మరియు చేతిపంపు పైపులు నుంచి చిలుము తుప్పు నీరు నీరు వస్తుంది కావున కొత్త పైపులు పెట్టాలని,ప్లాట్ ఫామ్ మొత్తం చెడిపోయింది కావున ప్లాట్ ఫామ్ నిర్మిచాలని సునార్కర్ తిరుపతి,ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## డోర్నకల్ ఎమ్మెల్యే రామ చంద్రనాయక్ ను కలిసిన తల్లాడ కాంగ్రెస్ నాయకులు.



అక్షర విజేత తల్లాడ:

డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ను తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. శనివారం ఖమ్మంకు వచ్చిన ఎమ్మెల్యేను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామి రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఖమ్మంకు వచ్చిన ఆయనను వీరు మర్యాదపూర్వకంగా కలిసి నట్లు తెలిపారు. ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రఘురామిరెడ్డి గెలుస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, వేమి శెట్టి నాగన్న, ఎర్రి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ నోడల్ అధికారులతో సమావేశమైన ఎలక్షన్ అబ్జర్వర్లు





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, వ్యయ పరిశీలకులు డీ.ఎం.నెమ్మి, పోలీస్ శాఖకు సంబంధించిన అబ్జర్వర్ రాజేష్ మీనాలు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నిజామాబాద్, జగిత్యాల జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు, నోడల్ ఆఫీసర్లతో భేటీ అయ్యారు. రిటర్నింగ్ అధికారి, నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, జగిత్యాల కలెక్టర్ డాక్టర్ యాస్మీన్ బాషా, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తదితరులు పరిశీలకులతో భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల నియమావళి అమలు, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో నిజామాబాద్ జిల్లాలోని బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు, జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. మొత్తం 1704867 మంది ఓటర్లు ఉండగా, 944 ప్రాంతాలలో 1808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. వాటిలో నిజామాబాద్ జిల్లాలో 1288 పోలింగ్ స్టేషన్లు, జగిత్యాల జిల్లాలో 516 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన నాలుగు పోలింగ్ పోలింగ్ కేంద్రాలు రాజన్నసిరిసిల్ల జిల్లాలోకి వస్తాయని తెలిపారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు జిల్లాలో రూ. 1.22 కోట్ల నగదు, రూ. 1.28 కోట్ల రూపాయల విలువ చేసే బంగారం, ఇతర విలువైన వస్తువులను సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే, పోలీసులు, ఎక్సయిజ్ శాఖల ద్వారా 52 వేల లీటర్ల అక్రమ మద్యం నిల్వలను గుర్తించి సీజ్ చేశారని వివరించారు. ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహిస్తున్నాయని, పట్టుబడిన నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఐడిఓసిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని, వారి వాహనాలకు అధునాతన పీటీజెడ్ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. అలాగే సరిహద్దున గల మహారాష్ట్ర నుండి మద్యం, ఇతర వస్తువులను జిల్లాకు అక్రమంగా తరలించకుండా సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు చోట్ల అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సి.సి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కాగా, ఈవీఎంల మొదటి ర్యాండమైజెషన్ ప్రక్రియను పూర్తి చేసి ఓటింగ్ యంత్రాలను నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూంలలో భద్రపర్చామని, మొత్తం బ్యాలెట్ యూనిట్లు 2257, కంట్రోల్ యూనిట్లు 2257, వి.వి.ప్యాట్లు 2527 అందుబాటులో ఉన్నాయని అన్నారు. 15 మంది కన్నా ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచిన పక్షంలో అదనంగా బ్యాలెట్ యూనిట్లను కేటాయించేలా ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి సైతం మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. మే 1 , 2 వ తేదీలలో రెండవ దఫా శిక్షణకు ఏర్పాట్లు చేశామన్నారు. పార్లమెంటు సెగ్మెంట్ ను 184 రూట్లుగా విభజిస్తూ 202 మంది సెక్టోరల్ అధికారులను నియమించామని అన్నారు. మొత్తం పోలింగ్ కేంద్రాలలో 509 కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా గుర్తిస్తూ, అదనపు బలగాలను మోహరిస్తున్నామని అన్నారు. అర్హులైన ఓటర్లు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిబ్బందిచే ఇంటింటికి తిరుగుతూ ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయిస్తున్నామని తెలిపారు. గడిచిన రెండు రోజులలో 85 వేల పైచిలుకు స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని వివరించారు. 85 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 9878 మంది, దివ్యంగ ఓటర్లు 41190 మంది ఉండగా, ముందస్తుగానే వారికి 12-డీ ఫారాలు అందించడం జరిగిందన్నారు. వీరిలో 85 ఏళ్ళు పైబడిన వారు 899 మంది దరఖాస్తులు చేసుకోగా వాటిలో 859 మంది దరఖాస్తులను అర్హులుగా గుర్తించామని తెలిపారు. దివ్యంగ ఓటర్లలో 1027 దరఖాస్తులు రాగా, వాటిలో 899 మంది అర్హత కలిగి ఉన్నట్లు నిర్ధారించామని అన్నారు. ఇంటి నుండి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న వారి ఓటును సేకరించేందుకు వీలుగా పోలింగ్ బృందాలను నియమించామని, ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సీనియర్ సిటిజన్లు, దివ్యంగ ఓటర్లతో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అత్యవసర సర్వీసులకు చెందిన వారిని కలుపుకుని మొత్తం 2012 దరఖాస్తులు రాగా, 1844 మంది అర్హులుగా గుర్తించబడ్డారని కలెక్టర్ వివరించారు. కాగా, డిచ్పల్లిలోని సి.ఎం.సి కళాశాలలో ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మీన్ బాషా మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నిక సందర్భంగా కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో చేపట్టిన ఏర్పాట్ల గురించి పరిశీలకుల దృష్టికి తెచ్చారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని పరిశీలకుల దృష్టికి తెచ్చారు. ఓటర్లను ప్రలోభపర్చే చర్యలను నిరోధించేందుకు వీలుగా జిల్లా సరిహద్దులలో నాలుగు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, నెలకొల్పి నిరంతరం తనిఖీలు జరిపిస్తున్నామని, ఇవే కాకుండా జిల్లా అంతటా డైనమిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వివరించారు. పొరుగున గల మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించి సరిహద్దు ప్రాంతం నుండి అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువులు రాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నియమిస్తున్నామని, సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని అన్నారు. స్థానిక పోలీసు సిబ్బందితో పాటు మూడు కంపెనీల పారామిలిటరీ బలగాలు ఇప్పటికే జిల్లాకు చేరుకున్నాయని, సీ.ఆర్.పీ.ఎఫ్ బలగాలతో ఆయా ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహింపజేశామని సీ.పీ వివరించారు. ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అయితే తక్షణమే స్పందించేందుకు వీలుగా క్విక్ రియాక్షన్ టీమ్ (క్యూ.ఆర్.టీ), స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలను నిశితంగా పరిశీలిస్తూ, సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షణ జరుపుతున్నామని, నియమావళిని అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు పాత నేరస్థులు, రౌడీ షీట్ కలిగి ఉన్న 943 మందిని బైండోవర్ చేశామని, లైసెన్సులు కలిగి ఉన్న 76 ఆయుధాలను డిపాజిట్ చేయించామని వివరించారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సెంటర్, కంట్రోల్ రూంలను పరిశీలకులు సందర్శించి పనితీరును పరిశీలించారు. వీరి వెంట అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఇతర జిల్లా అధికారులు ఉన్నారు.

# ఎంసిఎంసి కేంద్రాన్ని సందర్శించిన పరిశీలకులు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, వ్యయ పరిశీలకులు డీ.ఎం.నెమ్మి, పోలీస్ శాఖకు సంబంధించిన అబ్జర్వర్ రాజేష్ మీనా లు శనివారం పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నిక సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఐ.డి.ఓ.సిలో నెలకొల్పిన కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరుతెన్నులు గమనించారు. చెక్ పోస్ట్ ల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పనితీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ల వెంట కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు,



ఎంసిఎంసి కమిటీ సభ్య కార్యదర్శి ఎన్.పద్మశ్రీ, నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

## వాంకిడి మండలంలోని పలు పాన్ షాపుల్లో తనిఖీలు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని పాన్ షాపు టీ షాపులలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారనే పక్క సమాచారంతో ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ డిఎస్పీ సదయ్య తో కలసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు వాంకిడి మండలంలోని పలు పాన్ షాపుల్లో శనివారం తనిఖీలు చేపట్టారు వాంకిడి బస్ స్టాండ్ ప్రాంతాల్లోని గల పాన్ షాపుల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు

## అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ అనిల్



అక్షర విజేత మోర్తాడ్ : నిజాంబాద్ జిల్లా కమ్మర్పల్లి మండల కేంద్రానికి చెందిన లంజల శ్యామ్ సుందర్, రెంజల్ వసంత, గురువారం రాత్రి కమ్మర్పల్లి మండలం నుండి బడా పహాడ్ దర్గా కు వెళ్తుండగా మార్గమధ్యంలో కొత్తపల్లి క్రాస్ రోడ్ వద్ద డీసీఎం అదుపుతప్పి బోల్తా పడి ఇద్దరు మృతి చెంది 15 మంది తీవ్ర గాయాలు తో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెల్సిందే ఈ ప్రమాద సంఘటన తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాలమోహన్ రెడ్డి లు ప్రమాదంలో మృతి చెందిన వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియల అనంతరం మృతుల బాధితకుటుంబ సభ్యులను పరామర్శించారు. పలు ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న వారు త్వరితగతిన కోలుకోవాలని వారు కోరారు. మృతి చెందిన బాధిత కుటుంబాలకు, ప్రమాదానికి గురైన కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లి అన్ని విధాలుగా సహకారాలు అందిస్తామని, ఆదుకుంటామన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ



అక్షరవిజేత, పాపన్నపేట జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో రాజ్యాంగ రక్షణ యాత్ర నిర్వహించినట్లు జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ తెలిపారు. పాపన్నపేట లోని మంజీరా గార్డెన్ లో జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం... పూలే అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చుకుందామని పేర్కొన్నారు. భారతదేశంలో లోకసభ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా బిజెపి పార్టీకి 380 నుండి 400 స్థానాలు వస్తే రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, మనువాదాన్ని తీసుకొచ్చే ఆలోచన ఉందన్నారు. బిజెపి పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలు, ప్రజలు ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రాజ్యాంగ రక్షణ యాత్ర కొనసాగిస్తున్నట్లు తెలిపారు. బిజెపిని గెలిపిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ లేకుండా పోతుందని కళు ్ళ సంజీవ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ, మెదక్ జిల్లా మాల మహానాడు గౌరవ అధ్యక్షులు నీరడి ఇమ్మానియేల్, మెదక్ జిల్లా యూత్ అధ్యక్షులు దాడిగ నరేష్, నర్సాపూర్,కౌడిపల్లి మండల అధ్యక్షులు గోవు యాదగిరి, నీరడి కుమార్, తాళ్ల ఆనంద్, కే యాదగిరి, లింగం, కంది అనిల్ కుమార్, మైలు నారాయణ, బి లక్ష్మణ్, సిహెచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నీలం మధును గెలిపించుకుంటాం..

## ముదిరాజ్ సంఘం వన మహాసభ -రాష్ట్ర నేత చొప్పరి శ్రీనివాస్

**దుబ్బాక ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమ్మేళనం..**

**నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి హాజరైన నీలం మధు**






అక్షర విజేత పటాన్చెరు మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ముదిరాజ్ సంఘం వన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ అన్నారు. శనివారం దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి అభ్యర్థి నీలం మధు సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పరి శంకర్ మాట్లాడుతూ.. అన్ని కులాలను కలుపుకొని ఐక్యంగా ముందుకెళ్లి, ఈ పార్లమెంట్ ఎన్నికలలో నీలం మధును మెదక్ గడ్డం నుంచి గెలిపించుకుంటామని తెలిపారు. సమానత్వాన్ని చూపే కాంగ్రెస్ పార్టీ పేద కుటుంబానికి చెందిన తనను ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చిందని పేర్కొన్నారు. నన్ను ఆశీర్వదించి, పార్లమెంటుకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంఘం బాధ్యులు నీలం మధుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన మహాసభ ఓయూ జెఏసి కన్వీనర్ డాక్టర్ మద్దెల సంతోష్, ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, భయ్యా వెంకటస్వామి, ఏపీ యువత అధ్యక్షులు ఏడుకొండలు, ఓయూ జెఏసి నాయకులు అల్లుడు జగన్, ఉప్పరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రఘురాం రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి..

**కాంగ్రెస్ పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల పాలేరు**

**సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని, పీసీసీ పరిశీలకులు**







అక్షర విజేత నేలకొండపల్లి ఖమ్మం: ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని, నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీ జే పీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ ఐకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులుమద్ది గ్రామాభివృద్ధే లక్ష్యం

## ఎన్ఆర్ఈజీఎస్ పనులతో గ్రామీణ ప్రజలకు ఆర్థిక అండ

**మొత్తం జాబ్ కార్డులు 710, యాక్టివ్ జాబ్ కార్డులు 611, మొత్తం లేబర్ 1453.పంచాయతీ కార్యదర్శి దోనూరు శిల్ప**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులతో గ్రామీణ ప్రజలకు ఆర్థికంగా లబ్ది చేకూరనుందని పులుమద్ది గ్రామ కార్యదర్శి దోనూరు శిల్ప అన్నారు. వేసవికాలంలో గ్రామీణ ప్రజలకు వ్యవసాయ పనులు ఉండవన్నారు. పులుమద్ది గ్రామ కార్యదర్శి దోనూరు శిల్ప మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులు చేపట్టడంతో ఆర్థికంగా ఇబ్బందులు గ్రామీణ ప్రజలకు రావని స్పష్టం చేశారు. గ్రామంలో మొత్తం 710 జాబ్ కార్డులు, 611 యాక్టివ్ జాబ్ కార్డులు, 1453 మంది మొత్తం లేబర్లు పనిచేస్తున్నారని ఆమె వివరించారు. టెక్నికల్ అసిస్టెంట్ సూచించిన పనులను నిర్దిష్ట కొలమానం ప్రకారం పనులు చేస్తే వారికి రావలసిన మొత్తం డబ్బులు వారి అకౌంట్లో జమ అవుతాయని గ్రామ కార్యదర్శి స్పష్టం చేశారు. ఎండలు ముద్రకముందే పనులు ముగించుకొని ప్రజలు తమ ఇళ్లకు వెళ్తున్నారని ఆమె సూచించారు. ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా భూమి చదును వరద మళ్లింపు కాలువలు, కంటిక కందకాలు, పిల్లకాలువలు వంటి పనులను చేస్తున్నారని పులుమద్ది గ్రామ కార్యదర్శి దోనూరు శిల్ప వివరించారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం ఏప్రిల్ 28,2024
హైదరాబాద్

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



అక్షరవిజేత, పాపన్నపేట
భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పేదల అభివృద్ధి సాధ్యం వినయ్ రెడ్డి



అక్షర విజేత, మాక్లూర్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి ఆరోపించారు. లోక్ సభఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గుంజిలి,చిక్కిలి,కొత్తపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే పేదలకు ఉపయోగ పడే ఆరు గ్యారంటీ లను అమలుచేసిన ఘనత తమ ప్రభుత్వానిది అని కొనియాడారు. పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి పేదల మనిషి అని గుర్తుచేశారు.ఇప్పటి ఎంపీ ప్రజలకు ఏమి చేయకుండానే తన పదవి కాలం గడిపేశారని ఎద్దేవా చేశారు. భారసా,భాజపా రెండు ఒకటేనని, వారికి ఓటేస్తే మోసపోవడమేనని అన్నారు.ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిన పార్టీకి ఓటెయ్యాలని కూలీలను అభ్యర్థించారు. అనంతరం పలువురు ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. 10సంవత్సరాలు మోసపోయినట్లు ఈ సారి మోసపోవద్దని కోరారు.భారసా హయాంలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గడపగడపకు తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటేయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేగ పోశెట్టి,గంగాధర్ గౌడ్,దయాకరరావు,పార్టీ మండల అధ్యక్షుడు రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు పార్టీ పతాకాన్ని ఎగురవేశినా అనంతరం మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా ఆవిర్భవించి. సుదీర్ఘ పోరాటం అనంతరం గమ్యాన్ని ముద్దాడిన తెలంగాణ రాష్ట్ర సమితి. ఇటీవల భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చుకుని మరో వసంతంలోకి అడుగుపెట్టింది అని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కేపి వివేకానంద, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,డిప్యూటీ మేయర్,కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్, ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకురాలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్ లో గులాబీ జెండా ఎగుర వేస్తాం
## వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు....మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :-
గజ్వేల్ : రాబోయే ఎంపి ఎన్నికల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ కంచుకోట అని నిరూపిస్తామని గజ్వేల్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ గడ్డమీద వెంకట్రా%శీ% రెడ్డి అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు.
రాజీలేని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు గత పదేళ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే నెంబర్ 1 గా నిలిపే దిశలో అన్ని రంగాల్లో అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహ కారం అందించకున్నా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తెలంగాణలో అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కెసిఆర్ కొనసాగించి ఒక బలమైన ఆర్థిక
సామాజిక పునాదిని రాష్ట్రానికి వే శారని తెలిపారు. కానీ నేడు రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ కక్షసాధింపులతోనే కాలం గడుపుతూ పాలనను గాలికొదిలే సిందని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రైతును, వ్యవసాయాన్ని ప్రథమ ప్రా ధాన్యతగా తీసుకొని పని చేసి పంట ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కరెంట్ అటు సాగునీళ్లు



ఇవ్వకుండా పంటలను ఎండబెతుందని మండిపడ్డారు. ప్రభుత్వానికి ముందుచూపు పట్టింపులేని కారణంగా కరువు పరిస్థితులు అలుముకున్నాయని ఎద్దేవా చేశారు.100 అబద్దాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వంద రోజులు ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని బ్యాండ్ పేపర్ మీద రాసి ఇచ్చిన మోసం వదలకు బోనస్ ఇస్తామని చెప్పి నేడు కోడ్ వచ్చిందని మాయమాటలు చెబుతున్నారు అన్నారు. నాడు కెసిఆర్ ఉన్నప్పుడు కరెంటు ఉన్నదా అని మోటార్లు కాలిపోతున్నాయని ట్రాన్స్ఫార్మర్లు వెళు తున్నాయి అన్నారు. ఎక్కువ పింఛన్ ఇవ్వకపోగా జనవరి నెల పింఛన్ ఏ కొట్టిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు. కళ్యాణ లక్ష్మి 1 లక్ష రూ.లతో పాటు తులం బంగారం. 500 రూ.లకే..గ్యాస్ సిలిండర్. 2 లక్షలు రుణ మాఫీ. చేస్తామని చెప్పి ఇవ్వలేదు అన్నారు.
కాంగ్రెస్ అడుగుపెట్టగానే కరువు వచ్చిందన్నారు. ఒక్క ఉద్యోగ పరీక్ష నిర్వహించకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు..ఇంటింటికిమంచి నీళ్ళు ఇచ్చింది, కేసీఆర్ కిట్ ఇచ్చింది, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ఇచ్చింది, చెరువు కుంటలు బాగు చేయడం జరిగిందని, రైతు బంధు, రైతు బీమా ద్వారా రైతులను అదుకున్నది కేసీఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు ..మొన్న ఎన్నికల్లో కొద్దిలో ఓడి పోయామని, నేడు బదులు తీర్చు కోవలన్నారు...
జూటా మాటల రఘునందన్ కు బుద్ది చెప్పాలన్నారు. ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఎడ్లు బండి, నిరుద్యోగ భృతి, ఫించన్లు, రైలు బండి తెస్తా నని మోసం చేశాడని, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆయనని చిత్తుగా ఓడించారన్నారు..కేసీఆర్ కన్నా భక్తుడు ఎవరన్నా ఉన్నారా అని, యాదగిరి గుట్ట బ్రహ్మాండంగా నిర్మించుకోలేదా అని ఆయన తెలిపారు.. దేవుని మీద రాజకీయాలు బీజేపీ వాళ్లు చేస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు..11 ఏళ్ళు జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామరెడ్డి సేవలు వినియోగించుకోవలన్నారు..100 కోట్ల ట్రస్టుతో యువత, మహిళ లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.
టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు..

# ముదిరాజ్ ల మద్దతు బిఆర్ఎస్ కే...
## త్వరలోనే ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం కొట్టల యాదగిరి ముదిరాజ్

అక్షర విజేత గజ్వేల్ :-
ముదిరాజ్ ల మద్దతు బి ఆర్ ఎస్ కె నాని,త్వరలోనే ముదిరాజ్ ల సమ్మేళనం నిర్వహిస్తామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లీగల్ సెల్ కార్యదర్శి కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు. శనివారం జగదేవపూర్ లో ముదిరాజ్ సంఘం నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మెదక్ బిఆర్ ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించడానికి ముదిరాజ్ లంతా ఏకగ్రీవంగా తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో ముదిరాజ్ ల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. ఉచితంగా చేప పిల్లలు, రాయితీపై వాహనాలు అందించారని వివరించారు . కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల మాయమటలు నమ్మి మోసపొవద్దని, విడిపోతే నష్టపోతామని, గోసపడుతామని స్పష్టం చేశారు. ముదిరాజ్ ల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కోకాపేటలో విలువైన ఐదు ఎకరాల భూమి, రూ. ఐదు కోట్ల కేటాయించిన ఘనత కేసీఆర్ కే దక్కించుకున్నారు. కూలాల పేరిట చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి అభ్యర్థికి తగిన బుద్ది చెప్పే విధంగా ముదిరాజులు ఐక్యంగా ఉంటూ అన్ని రకాలుగా



అదుకున్న అండగా ఉందామని తెలిపారు. త్వరలోనే జగదేవపూర్ లో ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని చెప్పారు. సమావేశానికి బిఆర్ఎస్ ముఖ్య అతిథులు హజరు కానున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సత్యం, రవి,రాజు, చంద్రం,రాజు, గజ్వేల్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నర్సింలు, నాయకులు చందు, భాస్కర్, కరుణకర్, స్వామి, రమేష్, మహేష్, నరేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సన్నిహితుడు మడుపు బూమ్ రెడ్డి కాంగ్రెస్ చేరిక
## హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తో పలువురు సీనియర్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక

అక్షర విజేత కొండపాక
మాజీ సీఎం నియోజకవర్గమైన గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండలానికి చెందిన పలువురు నాయకులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి తోపాటు పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు. ఉమ్మడి కొండపాక మండలానికి చెందిన ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, మర్పడగ ఎంపిటిసి ఆంజనేయులు, పిఎన్ఆర్ సంస్థ చైర్మన్ కుకునూరుపల్లి సర్పంచ్ భర్త పోల్కంపల్లి నరేందర్, కుకునూరుపల్లి మాజీ ఎంపీటీసీలు తూము మహేందర్, ఇంద్ల కనకయ్య, ముద్దపూర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటరెడ్డి లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి వెంట డిసిసి అధ్యక్షులు తూముకుంట నరసారెడ్డి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు కుకునూరుపల్లి



మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి మల్లేశం కనక రాములు తదితరులు ఉన్నారు. కాగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు శుక్రవారం రాత్రి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డిలను కలిసి చర్చలు జరిపారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# దుద్దెడలో మూలమలుపు వద్ద అదుపుతప్పిన పడిన లారీ



అక్షర విజేత కొండపాక
కొండపాక మండలం దుద్దెడ రాజీవ్ రహదారిపై మూల మలుపు వద్ద లారీ అడ్డంగా బోల్తా పడింది. సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు ఐరన్ స్టీల్ లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

# తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ని సన్మానించిన కొండపాక మండల ఫుట్బాల్ అసోసియేషన్ సభ్యులు



అక్షర విజేత కొండపాక
కొండపాక మండల ఫుట్బాల్ సంఘం అధ్యక్షులు పిడిశెట్టి శ్రీనివాస్ మరియు జనరల్ సెక్రెటరీ అజార్ ఈరోజు ఉదయం దుద్దడ గ్రామంలోో తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ కుమార్ రెడ్డిని కొండపాక మండల ఫుట్బాల్ అసోసియేషన్ తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజు అంజి కర్ణాకర్ మధు పాల్గొన్నారు

# మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహణ అధికారులు రమేష్ గుప్త, లాభిషెట్టి శ్రీనివాస్ లు తెలిపారు. శనివారం నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ లోని మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా కమల్ కిషోర్ ఇరానీ, ప్రధాన కార్యదర్శిగా జె.మల్లేష్, కోశాధికారిగా డి.రాజేంధర్ లు ఎన్నికయ్యారు. అయితే అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా కాగా, ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు పోటీ చేయగా జె.మల్లేష్ 58 ఓట్లతో గెలుపొందారు. కోశాధికారి పదవికి ఇద్దరు పోటీ చేయగా ధాత్రిక రాజేంధర్ లు 74 ఓట్లతో విజయం సాధించారు. వీరికి ఎన్నికల నిర్వాహణ అధికారులు నియామక పత్రాలు అందజేశారు. వీరి పదవి కాలం రెండేళ్లపాటు కొనసాగుతుందన్నారు.



# మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు చేయడం ఖాయం... జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్....





అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పార్లమెంటు ఎన్నికల్లో 400కు పైగా స్థానాలు గెలుచుకొని మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.శనివారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన 50 మంది కి పైగా యువకులు బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు.దేశవ్యాప్తంగా యువకులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు అన్నారు.. గ్రామాలలో బిజెపి కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మూడోసారి కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని వివరించాలన్నారు.. జహీరాబాద్ ఎంపీగా తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు.. ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ లు అశోక్, సూర్య ప్రకాష్, శ్రీశైలం.. శ్రావణ్ కుమార్, మంగళ కృష్ణ, గంగారెడ్డి. చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన రోషి రెడ్డి కృష్ణారెడ్డి గంగయ్య దుర్గేష్. దావీద్ శివకుమార్ జాడు రమేష్ లక్ష్మణ్ శ్రీనివాస్ రమేష్ వెంకటేష్ భాస్కర్లతో పాటు పలువురి యువకులు అధిక సంఖ్యలో బిజెపిలో చేరారు.

# కొండకల్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల గడపగడప ప్రచారం...

**ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలి.**

**రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం.**

**చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్.**



అక్షరవిజేత, శంకర్ పల్లి
శంకర్ పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో శనివారం రోజున పార్లమెంట్ ఎన్నికల గడపగడప ప్రచారంలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రం లో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరవేస్తున్న నేపథ్యం లో అత్యంత భారీ మెజారిటీ తో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దుష్ట బీజేపీ పాలనను గద్దె దించి ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్ కు ప్రజలు అధికారం కట్ట బెట్టడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యం లో ప్రతి కార్య కర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగుతున్న సంక్షేమ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి విలువైన ఓటును కాంగ్రెస్ వైపు మల్లించే దిశగా ప్రతి కార్య కర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగుతున్న సంక్షేమ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి విలువైన ఓటును కాంగ్రెస్ వైపు మల్లించే దిశగాకష్టపడి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత డెబ్బై ఏళ్ల లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ని సంక్షేమాన్ని నాశనం చేసి దేశాన్ని దివాళా తీయించిన బీజేపీ దుష్ట పాలనను అంత మొందించి ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్ కు అధికారం లోకి తీసుకుని రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి , రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, మహిళ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, వివిధ గ్రామాల అధ్యక్షులు, స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహం శ్రీనివాస్ గౌడ్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం...





అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ వారు ఊటీలో నిర్వహించిన కార్యక్రమంలో విగ్రహం రామా గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎంపీపీ విగ్రహం శ్రీనివాస్ గౌడ్ కు ట్రస్టు ద్వారా ప్రజలకు అందించిన సామాజిక సేవలకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ కౌన్సిల్ జర్మన్ ద్వారా గౌరవ డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ను విగ్రహం శ్రీనివాస్ గౌడ్ కు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డాక్టరేట్ ను ప్రధాన చేయడం సంతోషంగా ఉందని కీర్తిశేషులు విగ్రహం రామా గౌడ్ ప్రజలకు చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు విగ్రహం అనీష్ గౌడ్ , చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్ మహంకాళి కృష్ణమూర్తి, లోకేష్ , సిద్దు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యం. ఎమ్మెల్యే. బాలు నాయక్.



అక్షర విజేత,కొండమల్లేపల్లి.
నియోజకవర్గఅభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోవివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ఎంపీపీ దూదీపాల రేఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో దూది పాల రేఖా శ్రీధర్ రెడ్డి,వైస్ఎంపీపీవెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, మూడవత్ మంగ్యనాయక్, పెద్ది శెట్టి సుధాకర్, బొడ్డుపల్లి సైదులు, గంధం సురేష్, భాస్కర్,రావుల వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర, జిల్లా కస్తూర్బా విద్యార్థినిలకు ఘన సన్మానం



అక్షర విజేత మోర్తాడ్ : నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని బాల్కొండ మండల కేంద్రంలో గల కస్తూర్బా విద్యాలయ విద్యార్థినిలు, విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ, సంవత్సర ఫలితాల్లో రాష్ట్ర, జిల్లాస్థాయి లో ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి జి. దుర్గాప్రసాద్ విద్యార్థినిలను సన్మాని చారు. సీ. ఈ. సి. గ్రూప్ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్లో డి .రిషిత అనే విద్యార్థిని 500 మార్కులకు గాను 472 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఆరవ ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు, ఎం. పి .హెచ్. డబ్ల్యు. గ్రూప్ సి.హెచ్. వైష్ణవి అనే విద్యార్థిని 1000 మార్కులకు గాను, 966 మార్కులు సాధించి ,రాష్ట్రస్థాయిలో 19 ర్యాంకు, జిల్లాస్థాయిలో ప్రథమ ర్యాంకు, అదేవిధంగా ఎం. పి. హెచ్. డబ్ల్యు .ఇదే గ్రూపులో మొదటి సంవత్సరం విద్యార్థినిలు 1000 మార్కులకు గాను 90 శాతం పైగా 13 మంది విద్యార్థినిలు మార్పులు సాధించారని, అదేవిధంగా రెండవ సంవత్సరం నలుగురు విద్యార్థినిలు 90 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థినిలకు, జిల్లా విద్యాశాఖ అధికారి జి దుర్గాప్రసాద్ , జి. సి .ఈ. ఓ. అధికారిని వనిత, ప్రత్యేక అధికారిని గరిగే భవాని, ఉపాధ్యాయ బృందం, రాష్ట్ర, జిల్లా స్థాయిలో, ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం ఏప్రిల్ 28,2024

## రాజన్నను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఐఏఎస్





అక్షర విజేత వేములవాడ

శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా ఐఏఎస్ ఈరోజు రాజన్న జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి అడిషనల్ కలెక్టర్ గౌతమి లతో కలిసి రాజన్న దర్శించుకున్నారు.

స్వామి వారిని దర్శించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనము చేశారు.

ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్ శేష వస్త్రము మరియు లడ్డు ప్రసాదం అందజేశారు.

వీరి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఎడ్ల శివ సాయి స్థానిక తహసిల్దార్ మహేష్ ఉన్నారు.

## బాసరలో నూతన అంబేద్కర్ యజన సంఘం కార్యవర్గం ఎన్నిక



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర

నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని శనివారం స్థానిక మారెమ్మ ఆలయం వద్ద అంబేద్కర్ కమిటీ భవనంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులు గా కొఠారి, భూమన్న క్యాషియర్, అల్లం అనిల్, సభ్యులు అమూల్, మహేష్, సంజు, శ్రీను, దేవరావు, భూమేష్, దేవన్న, రాజమణి, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు కొటారి భూమన్న మాట్లాడుతూ గ్రామంలో, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షునిగా రెండవసారి ఎన్నుకోవడం సంతోషకర విషయమని సంఘంలో ఎవరికైనా సుఖదుకలు ఆదుకోవడం నా వంతు బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినటువంటి బుద్ధుని మార్గాల్లో నడుస్తూ, అంబేద్కర్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సామాజిక సేవలో పాల్గొంటూ తమదైన శైలిలో సేవలు అందించడం నా బాధ్యతగా తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో, బాసర అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు కమిటీ వారు పలువురు ఉన్నారు



# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## దళితులకు అన్యాయం చేసిన బిజెపి పార్టీ బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు గల్లంతు

### రాహుల్ గాంధీ ప్రధాని కావడమే ముఖ్యం

### వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ జిల్లా స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం ఎస్సీలకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రిజర్వేషన్లను తీసేస్తారని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలంటే చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గెలవడం ముఖ్యమని అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని, ఎన్నికల తర్వాత రోడ్ల మరమ్మత్తులు చేద్దామని అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో మూడు వేల కోట్లతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రానికి త్వరలో రింగ్ రోడ్డు వేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ ఎస్సి సెల్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోటపల్లి రాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి, పెండాల అనంతయ్య, పి మల్లేశం, రవీందర్, రాములు, సర్పరాజ్, జంగయ్య, చిగుళ్లపల్లి రమేష్ కుమార్, వసంత్ కుమార్,

# సమాజ ప్రగతికి విద్యార్థులే చోదక శక్తి.

# పి డి ఎస్ యు రాష్ట్ర కౌన్సిల్ లో అంబటి నాగయ్య





అక్షర విజేత. భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూ గర్ ఫక్షన్ హాలు (కా..జార్జి, జెసిఎస్ నగర్) నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు ) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ సాంబ అధ్యక్షత వహించగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటుంది అని నాటి మహనీయులు పేర్కొంటే నేటి మన పాలకులు మత గ్రంథాల్లోనే ఉందని చెబుతూ భారే వాట్సాప్ యూనివర్సిటీ నుంచి అనేక అసత్యాలను సృష్టిస్తూ విద్యార్థులను మతోన్మాదులుగా తయారు చేస్తున్నారని చదువుల్లో సారం లేకుండా చేస్తూ ప్రశ్నించే తత్వాన్ని, పోరాట పటమని నీరుగారు స్తున్నారు. సమాజ బాధ్యత నుండి విద్యను పక్కకు నెట్టేస్తున్నారు. సమాజ ప్రగతిని మూడత్వంలోకి నడిపిస్తూన్నారు. ఇలాంటి క్రమంలో ఎన్నో పోరాటాలను నిర్వహించిన విద్యార్థులు సమాజ చోదక శక్తిగా ఉన్న విద్యార్థులు విద్య వ్యతిరేక విధానాలను తిప్పికొట్టలని వారు పిలుపునిచ్చారు.

పి డి ఎస్ యు జాతీయ కన్వీనర్ ఎం రామకృష్ణ మాట్లాడుతూలి పాలకులు విద్యను వ్యాపార సరుకుగా చూస్తున్నారని విద్యారంగాన్ని మొత్తం కూడా నిర్వీర్యం చేసే దిశగా నేటి పాలకవర్గాలు ఉన్నాయి దేశంలో దేశ ప్రగతి అశాస్త్రీయ వైపు నడిపించేందుకు నేటి పాలకులు విద్యారంగాన్ని మొత్తాన్ని కూడా కుప్పకూల్చే పరిస్థితిని తీసుకొస్తున్నారు. అందరికీ ఉచిత విద్య నాణ్యమైన విద్య అందించడం పాలకుల కనీస బాధ్యతగా ఉండాలని 1966 లోనే వచ్చిన ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సిఫారసులను పాలకవర్గాలు పక్కన పెట్టాయి. విద్యను గాట్స్ ఒప్పందంలో చేర్చడం వలన విద్య లాభాల పంటలా మారింది. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి అణగారిన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తున్నారు నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకువచ్చి భారతీయ విద్యా రంగంలో లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్టు భావాలను తొలగించి విద్యారంగాన్ని పూర్తిగా కాషాయ కరణ చేసే కుట్రలు జరుగుతున్నాయి. ఈ దేశ సంపద సృష్టిలో ప్రధానమైన శ్రామిక వర్గాలకు ఆదివాసీలకు మూలవాసులకు దోపిడి పీడన వివక్షతకు గురవుతున్న వర్గాలకు విద్యను అందకుండా చేయడం ద్వారా మనువాద భావజాలంతో కూడిన దేశంగా తయారు చేయడం వీరి లక్ష్యంగా ఉంది. మనువాద ఆలోచన విధానాలను విద్యార్థులు ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన ప్రధాన బాధ్యత కూడా విద్యార్థులగా మన పై ఉంది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటుంది. గత పదిళ్ళా కాలంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యారంగాన్ని కోలుకోలేని విధంగా విధ్వంసం చేసింది. విశ్వవిద్యాలయాలకు విసి లను నియమించ కుండా యూనివర్సిటీ మనుగడను ప్రశ్నార్థకం చేసింది. టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా 30% మాత్రమే ఉన్న అధ్యాపకుల చేత నేడు యూనివర్సిటీలో బోధన జరుగుతుంది. ఇంకా ప్రాథమిక పాఠశాలలకు కనీసం మౌలిక వసతులు కల్పించకుండా విద్యార్థులు లేరన్న సాకుతో 5000 ఒక పైగా పాఠశాలను మూసి చేశారు ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు హామీలు చేసింది. విద్యారంగాన్ని కి పెద్దపీట వేస్తానని ప్రకటించి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాల్సిన చోట 7.8% శాతం మాత్రమే కేటాయించింది అంతేకాదు గాడి దప్పిన విద్యారంగాన్ని సరిచేయడానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్య రంగాన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది కానీ అవేం పట్టకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుంది అందుకే ఉద్యమలను మరిత ఉదృతం చేయవలసిన అవసరం ఉంది అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు అరెళ్ళి క్రిష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు, రాష్ట్ర కోశాధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సతీష్, రమేష్ తదితరులు ప్రసంగించారు.

# ఘనంగా శంకర్ పల్లి లో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - జెండా ఎగురవేసిన పార్టీ కార్యకర్తలు.

## - పాల్గొన్న ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్.





అక్షరవిజేత, శంకర్ పల్లి

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం శంకర్ పల్లి మండలంలో కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ జెండాను ఎగురవేసి జై తెలంగాణ అనే నినాదాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం అని తెలంగాణ ప్రజలకు మంచి జరిగేది కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే అని, కాంగ్రెస్ కు ఓటు వేసినందుకు రైతులు బాధపడుతున్నారు అని ఆయన అన్నారు. మండల టిఆర్ఎస్ అధ్యక్షులు కావాలి గోపాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ప్రజల కోసమే కష్టపడుతుంది అని బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు రైతుబంధు కష్టాలు లేవని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళింది అని కరెంటు కష్టాలు తప్పడం లేదు అని రైతుబంధు కూడా అందరికీ అంద లేదు అని ఆయన అన్నారు. శంకర్ పల్లి మండలం మహాలింగాపురం గ్రామం లో పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఛైర్మెన్ భద్దం శశిధర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మెన్ పాపరావు, సీనియర్ న్యాయవాది పట్లోల్ల ఉపేందర్ రెడ్డి, మహలింగాపురం ఎంపిటిసి యాదగిరి, పార్టీ నాయకులు మాణిక్య రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, దండు సంతోష్, రాఘవేందర్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ఇతరులు పాల్గొన్నారు.

విజేత
ఆదివారం ఏప్రిల్ 28,2024
హైదరాబాద్






# జిల్లాలో వచ్చే ఐదు రోజులు 45 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

జిల్లాలో వచ్చే ఐదు రోజులు తీవ్రమైన వడగాలులతో పాటు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు అవసరమైతే తప్ప ఎండలో బయటకు వెళ్ళరాదు అన్నారు. అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే తలకు టోపీలు, రుమాలు పెట్టుకోవాలని, గొడుగులు సైతం వినియోగించాలన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజుకు కనీసం ప్రతి ఒక్కరూ ఐదు లీటర్ల మంచినీటిని తాగాలని సూచించారు. వేసవిలో అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయకూడదని, ఒకవేళ వెళ్లాల్సి వచ్చిన తెల్లవారుజామున బయలుదేరేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నలుపు, ముదురు రంగు, మందంగా ఉండే దుస్తులు కాకుండా తెలుపు, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులు ధరించాలి అన్నారు. కాఫీలు, టీలను ఎక్కువ వేడి సమయంలో తాగరాదని, మజ్జిగ, కొబ్బరి బోండాలు తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని తెలిపారు. చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకొని ఉండాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారి శరీరాన్ని చల్లటి తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. వీరికి చికిత్స అందించేందుకు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు నీడ కల్పించడమే కాక తాగునీరు, ప్రథమ చికిత్స కి ట్లు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు.

# కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

## కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి





అక్షర విజేత మోర్తాడ్ : కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెల్పించాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రోజున బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండల కేంద్రం, దూదిగాం గ్రామంలో, భీంగల్, ఎయిర్ గట్ల, మోర్తాడ్ , పలు ఇతర గ్రామాలలో, పలు మండలాల్లోని, పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేపట్టి, ఆయా గ్రామాలలో, ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ లోక్సభ అభ్యర్థి జీవన్ రెడ్డి, తోపాటు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో, సుడిగాలి ప్రచార ప్రచార సభలు నిర్వహించారు.కాంగ్రెస్ ను గెలిపిస్తే బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను, రాజకీయ, పార్టీలకతీతంగా, ప్రతి ఇంటి ఇంటికి అందించే బాధ్యత నాదే అని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ లోక్సభ జీవన్ రెడ్డిని బాల్కొండ నియోజకవర్గ ప్రజలు, నియోజకవర్గంలో భారీ మెజారిటీ కాంగ్రెస్కు అందించాలని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డితో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసామని, అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని, ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక లోటును పూడుస్తూ క్రమశిక్షణతో వ్యవహరిస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తూ, 500 కె గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఇదివరకే ప్రకటించారని, రుణమాఫీ చేసి తీరుతారని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండి మచ్చలేని నాయకుడు జీవన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ లోక్సభ అభ్యర్థి జీవన్ రెడ్డి స్వయాన రైతు అని, వ్యవసాయదారుల కష్టాలు వ్యవసాయదారుడు కి తెలుస్తాయని, పార్లమెంట్లో నిజామాబాద్ గళం బలం వినిపించడానికి, నియోజకవర్గం అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవన్ రెడ్డిని పార్లమెంటుకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పథకం ద్వారా 150 రోజుల పని దినాలు కల్పిస్తూ, రోజుకు కనీస వేతనం 400 రూపాయలు వచ్చే విధంగా సంవత్సరానికి 40,000 ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామని తెలిపారు. అలాగే ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల సహాయం అందే విధంగా నారీ న్యాయ్ పేరుతో కాంగ్రెస్ గ్యారంటీ పథకం అమలు చేస్తామని, అలాగే 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని తెలిపారు, బాల్కొండ నియోజకవర్గంలో ప్రభుత్వానికి, ప్రజలకు, మధ్య వారధిగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటారని, ప్రతి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల పథకాలను, ప్రభుత్వ పథకాలను, అమలు చేసి ప్రతి ఇంటింటికి, ప్రతి కుటుంబానికి సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించే బాధ్యత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పైనే ఉంచామన్నారు. నియోజకవర్గంలో ఎవరికైనా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందకుంటే సునీల్ రెడ్డిని సంప్రదించాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గల్ఫ్ కార్మికుల పట్ల ఉదారంగా వ్యవహరించి గల్ఫ్ లో చనిపోయిన కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. బిజెపి బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీని ఓడగొట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ,అలాగే దేశంలో నియంతల వ్యవహరిస్తున్న బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, బాల్కొండ నియోజకవర్గ ప్రజలంతా సమిష్టిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని జీవన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం.



అక్షర విజేత,కొండమల్లేపల్లి.

రాష్ట్రం, కేంద్రంలో భాజాపాతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నల్లగొండ పార్టీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోనిర్వహించిన కార్నర్ మీటింగ్ లొ ఆయన మాట్లాడుతూ మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బారాస నేతలు ప్రమాణాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. కానీ ప్రజల బాగోగులను గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో బాజప అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంలోనిర్వహించిన కార్నర్ మీటింగ్ లొ ఆయన మాట్లాడుతూ మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బారాస నేతలు ప్రమాణాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. కానీ ప్రజల బాగోగులను గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో బాజప అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు..



## మరోసారి బండి సంజయ్ ఎంపీ గా గెలిస్తే రాజీనామాకు,సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ కు సవాల్.:

# బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



అక్షర విజేత చిగురుమామిడి:

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 12వేల కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేశామని, మరోసారి కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో రెండో విడత గడపగడపకు ప్రచారంలో భాగంగా బూత్ అధ్యక్షులతో సమావేశం అయిన అనంతరం గాగిరెడ్డిపల్లిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎంపీ బండి సంజయ్ కుమార్ పై అర్థం పర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదని వారు తెలిపారు. కరీంనగర్ ప్రజలు తిరస్కరిస్తే హుస్నాబాద్ లో పోటీ చేసి అదృష్టంతో గెలుపొందిన మంత్రి పొన్న ప్రభాకర్ తన స్థాయిని హోదాను మరిచి ఎంపీ బండి సంజయ్ కుమార్ పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా మరోసారి మోడీ ప్రధానమంత్రి కావాలని, కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలుపొందాలని ప్రజలంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. ఒక్కరోజు సెలవు పెట్టకుండా నిరంతరం దేశ ప్రజల కోసం పరితపిస్తున్న ఏకైక వ్యక్తి ప్రధానమంత్రి మోడీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ఒకటి బండి సంజయ్ ని ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారని, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ మరోసారి గెలిస్తే రాజీనామాకు,రాజకీయ సన్యాసానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్ధమా అని జిల్లా అధ్యక్షుడు సవాల్ విసిరారు. బండి సంజయ్ గెలుపు కోసం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 2వేల ఒక్క వంద 89బూతులలో రెండో విడత ప్రచారంను 28న గడపగడపకు ప్రచారం చేయనున్నట్లు చెప్పారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దల కాలంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ ఎదురుచూస్తున్న ఇందుర్తి టు హుస్నాబాద్,ఇందుర్తి టు సుందరగిరి గ్రామాల డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎంపీ బండి సంజయ్ కుమార్ పై విమర్శలు చేయడం దారుణం అన్నారు. రోడ్డు కాంట్రాక్టర్ పలు కారణాలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంపీపై గ్రామాల డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎంపీ బండి సంజయ్ కుమార్ పై విమర్శలు చేయడం దారుణం అన్నారు. రోడ్డు కాంట్రాక్టర్ పలు కారణాలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంపీపై నిందలు వేయడం సరికాదన్నారు.వారం రోజుల్లో కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకపోతే ప్రజలతో కలిసి రోడ్డు ఎక్కుతామని హెచ్చరించారు. ప్రతిపక్షాల బెదిరింపుల వల్లే వల్లే రోడ్డు పనులు నిలిచిపోయినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నట్లుగా చెప్పారు. దేశంలో బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని కొంతమంది అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. భారత రాజ్యాంగము అవసరాలకు అనుగుణంగా 190సార్లు మార్చబడిందని, రాజ్యాంగని మొత్తమే మారుస్తారంటూ బిజెపి పై అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన అభివృద్ధి చెప్పుకోలేక, అమలు చేయలేని హామీలను ఇస్తూ మోసపూరిత వాగ్దానాలను చేస్తూ ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం మారుస్తారు అంటూ చేస్తున్న విమర్శలపై ఏదైనా చౌరస్తాలో చర్చకు బిజెపి నాయకులు సిద్ధంగా ఉన్నారని రాంగోపాల్ రెడ్డి చెప్పారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి మనోహర్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు పడాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బొమ్మగాని మధు గౌడ్,గునుకుల మధుసూదన్ రెడ్డి,కున పోచయ్య,బొమ్మగొని మధుసూదన్, సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, బరిగేల శ్రీనివాస్,రాజశేఖర్,అందే బాలయ్య,కొంకటి లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.




## లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి, ముత్యాల సునీల్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు




అక్షర విజేత మోర్తాడ్ : నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం లోని పడగల్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సంఘం బహరైన్ మాజీ అధ్యక్షులు సామ చిన్న రాజారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగం హాజీ అలాల్, అశోక్ ,చింతకుంట భాస్కర్, మలాల్ తిరుపతి, సుద్దపల్లి చిన్నయ్య ,గాదేపల్లి సాయిరాం, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రచార సభ ముగిసిన అనంతరం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ జీవన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, వారికి సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## దగ్ధమైన వరిగడ్డి, రైతుకు 15 వేల నష్టం



అక్షర విజేత మోర్తాడ్ : నిజాంబాద్ జిల్లా భీంగల్ పట్టణ కేంద్రం నుండి బడా బైపాస్ రోడ్డు మధ్యలో భీంగల్ లోని కర్నే గల్లికి చెందిన కొట్టాల నరసయ్య అనే రైతు వరి గడ్డి కట్టలు ప్రమాదవశాత్తు దగ్ధం అయ్యాయి. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అటువైపుగా వెళ్తూ సిగరెట్ తాగి, లేదా బీడీ తాగి పాడేయడం వల్ల అది ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. వరి గడ్డి కట్టలకు అగ్ని ప్రమాదం జరిగిన విషయాన్ని, స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది విచ్చేసి మంటలను చల్లార్చారు. రైతుకు వరి గడ్డి కట్టల దగ్ధం వల్ల 15వేల రూపాయల నష్టం వాటినట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ప్రజా సంఘాల నాయకులు డిమాండ్




అక్షర విజేత,పల్నాడు బ్యూరో: పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల పిడుగురాళ్లపట్టణంలో ఆక్స్ఫర్డ్ సాయి విహార్ నందు సర్వే నంబర్ 848లో గతంలో పేద వర్గాలకు చెందిన నిరుపేదలు 70 మంది పోరంబోకు ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు ప్రభుత్వం అధికారులు ఆ భూమిలో ఎవరు అనుమతులు లేకుండా గుడిసెలు వేసుకోవడానికి వీలులేదని తొలగించడం జరిగింది తర్వాత పిడుగురాళ్ల రెవెన్యూ సిబ్బంది వారు బోర్డు ఏర్పాటు చేసి. ఇది వాగు పోరంబోకు ప్రభుత్వ భూమి ఈ భూమిని ఎవరైనా ఆక్రమించాలని చూస్తే శిక్షార్హులని బోర్డు ఏర్పాటు చేశారు. కానీ ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డు తొలగించి చిరుమామిళ్ల ఏడుకొండలు అలియాస్ కొండలు అనే వ్యక్తి ఈ భూమి నాది అని చెబుతూ బోర్డు తీసేసి షెడ్డు నిర్మాణం చేస్తూ,ప్లాట్లు వేసి అమ్మకానికి పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాడు. పేదలు గుడిసెలు వేసుకుంటే పీకేసిన అధికారులు,ఆ భూమి ఒక వ్యక్తి ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తుంటే వెంటనే రెవిన్యూ శాఖ జోక్యం చేసుకొని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని, ప్రజా సంఘాలు అధికారులను కోరుతున్నారు.ఇకనైనా స్థానిక పంచాయతీ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ భూమిని పేద ప్రజలకు పంచాలని ప్రజా సంఘాల నాయకులు ఆర్టిఐ,ఎం సీపీఎం,సిపిఐ,పిడిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## ప్రచారంలో దూసుకుపోతున్న బీబీ పాటిల్...

### అందోల్ నియోజకవర్గం లో బిబి పాటిల్ ప్రచారంకు నీరాజనం

- పల్లె పల్లెలో ప్రజాభిమానం చూరగొన్న బిబి పాటిల్
- అభివృద్ధి చేసిన ఆదరించండి
- భవిష్యత్ బాజాపా దే బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్



అక్షర విజేత,అందోల్ : - అందోల్ నియోజకవర్గం లో బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. అంతకుముందు బిబి పాటిల్ అల్లాదుర్గ్ లో ఈ నెల 30 న ప్రధాని మోదీ పాల్గొనే విశాల్ జన సభ వేదిక, పార్కింగ్, సభ ప్రాంగణం ను పరిశీలన చేశారు. చౌటకూర్ మండలం వెండికోల్ గ్రామం, జోగిపేట పట్టణం , టేక్మాల్ లో ఎన్నికల ప్రచారం చేపట్టారు.జోగిపేట్ లో శ్రీ మహాత్మా బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిబి పాటిల్ మాట్లాడుతూ...

దేశంలో ప్రజలు బిజెపి కి బ్రహ్మరథం పడుతున్నారు అని పేర్కొన్నారు. ప్రపంచంలో దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన మోడీకి ప్రజలు మరోసారి పట్టంకడుతారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని ఎద్దేవా చేశారు. భవిష్యత్ బాజాపా దేనని బిబి పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను ఈ పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని, ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కేవీబీపురం మండల సచివాలయలో వరుస ముమ్మర తనిఖీలు పలువురు సిబ్బందలుకు షోకాజు నోటీసులు జారీ



అక్షర విజేత కెవిబిపురం తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం లొ సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఎలక్షన్ కోడ్ నియమించడంతో అన్ని శాఖల అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అప్రమత్తంగా ఉండాలని విధులకు సక్రమంగా హాజరు కావాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పలుమార్లు మండల సిబ్బందికి సమావేశాలు ఏర్పాటు చేసి హుకుం జారీ చేసినప్పటికీ కెవిబిపురం మండలంలోని కొన్ని సచివాలయాల సిబ్బందిలో చలనం లేనట్టుగా గుర్తించిన ఎంపీడీవో రెడ్డయ్య తనిఖీలు ముమ్మరం చేశారు ఈ తనిఖీల్లో కొన్ని సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని సోకాజు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం బయోమెట్రిక్ ఆధారంగా కనిపెట్టిన ఎంపీడీవో రెడ్డయ్య సిబ్బందికి గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఏ సమాచారం అడిగిన క్షణాల్లో ఇవ్వాలని మొబైల్ ఫోన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండలంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నట్లు సమాచారం దీంతో ఎంపీడీవో రెడ్డయ్య తనిఖీలు ముమ్మరం చేశారు శుక్రవారం శనివారం మండలంలో పలు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు సిబ్బంది పనితీరును పరిశీలించారు హాజరు సైతం పరిశీలించారు విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు

## పురుగుల మందు తాగి ఒకరు, ఉరి వేసుకుని మరొకరు మృతి కేసు నమోదు చేసిన పోలీసులు

అక్షర విజేత అలంపూర్ జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో తెలుగు వెంకటేష్ వయస్సు (54) సంవత్సరాలు కడుపునొప్పి భరించలేక శుక్రవారం పురుగుల మందు తాగాడు కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం గ్రామంలో శుక్రవారం మధ్య రాత్రి కుటుంబ కలహాలతో డాకేశ్వర్ రెడ్డి (38) తన ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందాడని మృతుని అన్న తిరుపతిరెడ్డి మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## రాజగోపాల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



అక్షర విజేత నంగునూరు:- నంగునూర్ మండల్ రాజగోపాల్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముండ్రాయి బస్టాండ్ వద్ద వద్ద వెహికల్ చెకింగ్ లో భాగంగా ఉదయము 3 గంటల సమయంలో ముండ్రాయి బస్టాండ్ వద్ద ఒక డీసీఎం లో డ్రైవర్ కుమార్ 12 క్యాటన్స్ బీర్లను సుమారు 24 వేల రూపాయల విలువ గల మద్యం అక్రమంగా సంగారెడ్డి నుండి హుస్నాబాద్ కు తరలిస్తుండగా రాజగోపాల్పేట్ పోలీసులు పట్టుకొని పీఎస్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగింది

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



అక్షర విజేత మోర్తాడ్ : నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం బాచాన్ పల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు శనివారం రోజున నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. భీంగల్ పట్టణంతోపాటు, మండలంలో మండలంలోని పలు గ్రామాలలో జిల్లాకాంగ్రెస్ పార్టీ లోక్సభ అభ్యర్థి జీవన్ రెడ్డి, తోపాటు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రచార సభలు నిర్వహించారు. ప్రచారం అనంతరం భీంగల్ మండలంలోని బాసన్నల్లి గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వన్నెల జనార్ధన్, తిక్క బలరాం, మల్లేష్ గంగాధర్, సొసైటి డైరెక్టర్ గాండ్ల బాలయ్య గంగాధర్,శంకర్,రాజన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోధిరి స్వామి, జేజే నర్సయ్య, కుంట రమేష్, క్రాంతి,పృథ్వీరాజ్, రమేష్ , పల్లె శేఖర్, కోరాడి రాజు,కోరాడి లింబాద్రి తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి : కొత్త శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా నాయకులు



అక్షర విజేత:చిగురుమామిడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలందరూ కంకణ బద్ధులై పని చేయాలని ,దిశా నిర్దేశం చేశారు. కష్టపడి పని చేసే కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు ,అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు ,విద్యార్థి విభాగం అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యంచ చెక్ పోస్టును పరిశీలించిన అబ్జర్వర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా సరిహద్దు ప్రాంతమైన నవీపేట మండలంలోని యంచ వద్ద కొనసాగుతున్న చెక్ పోస్ట్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు డీ.ఎం. నెమ్జీ శనివారం తనిఖీ చేశారు. చెక్ పోస్టు వద్ద చేపడుతున్న తనిఖీల తీరును పరిశీలించారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఎంత మొత్తంలో అక్రమ నగదు, వస్తువులు, మద్యం నిల్వలు స్వాధీనం చేసుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. పోలింగ్ కు సమయం సమీపించిన దరిమిలా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు మద్యం పంపిణీ జరిగే అవకాశాలు ఉన్నందున గట్టి నిఘా కొనసాగించాలని అబ్జర్వర్ సూచించారు. ముఖ్యంగా సాధారణ సమయాలకంటే ప్రస్తుతం పెద్ద మొత్తంలో మద్యం రవాణా జరిగే అవకాశాలు ఉన్నందున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని నిఘా బృందాలతో పాటు సంబంధిత అధికారులకు హితవు పలికారు. అబ్జర్వర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

## శివంపేట మండల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు!! జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!



అక్షర విజేత, శివంపేట.
తెలంగాణ సాధన లక్ష్యంగా ఏర్పడి కోట్ల ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన మహానుభావుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ కు భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అని శివంపేట మండల జడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో నమ్మి నష్టపోయింది చాలు మళ్లీ నమ్మి మోసపోవద్దు అని అన్నారు. పార్లమెంటులో ప్రశ్నించే గొంతును మన మెదక్ ఎంపీ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బిఆర్ఎస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వ్యతిరేకి సీఎం కావడం దురుదుష్టకరమని, నాలుగు నెలల్లో తెలంగాణ సీఎం చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బి పార్టీ కుటుంబ సభ్యులు, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పథకాలు ఆచరణ యోగ్యం కానివి:: పిల్లా రమా కుమారి



అక్షర విజేత గోపాలపట్నం:: కూటమి పార్టీల పేరుతో రాష్ట్ర ప్రజలను వంచన చేస్తున్న చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు ఆచరణ యోగ్యం కావని ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైయస్సార్సీపి అసెంబ్లీ అభ్యర్థి ఆదారి ఆనందు కుమార్ సోదరి పిల్ల రమా కుమారి అన్నారు, జీవీఎంసీ 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో బర్మా కాలనీలో ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు, ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ 62వ ప్రజలు ఒక్కసారి ఆనంద్ కుమార్ కు ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే ఎన్నికైన ఏడాదిలోపే మీ వార్డు సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తారని అన్నారు, ఆనంద్ పదవి కోసం ఎప్పుడు వెంపర్లాడలేదని ప్రజా సంక్షేమ ఆనంద్ ధ్యేయమని ఆమె పేర్కొన్నారు, ఇప్పటికే 62వ వార్డులో ఉన్న చాలా సమస్యలు పరిష్కరించారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి పని పూర్తి చేస్తారని ఆమె హామీ ఇచ్చారు, రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ కు , విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొద్దా ఝాన్సీ లక్ష్మికి, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె వార్డు ప్రజలను అభ్యర్థించారు, కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు భీశెట్టి గణేష్, వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



అక్షరవిజేత, దేవరకొండ
ప్రతి ఒక్కరు పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమావత్ నర్సింహ,మాజీ ఉప సర్పంచ్ చిన్న శ్రీను,,యాదవ చారి,కొండలు, తదితరులు పాల్గొన్నారు

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు నేర ప్రవృత్తి మార్చుకోవాలి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ






అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
జిల్లాలో గంజాయి రవాణాని పూర్తిగా నివారించడానికి జిల్లా ఎస్పీ ఒకరోజు అనగా శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి శనివారం సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక డ్రైవ్ ని నిర్వహించడం జరిగింది. అనంతరం ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో పాత నేరస్తులు మరియు గంజాయి కేసులో దొరికిన వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించడం దీనిలో భాగంగా ఎస్పీ మాట్లాడుతూడిజిపి మరియు నార్త్ జోన్ ఐజి ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయిని పూర్తిగా నివారించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది దీనికిగాను జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో అనుమానం వచ్చిన ప్రదేశాలలో ప్రత్యేక హెూదా నిర్వహించడం జరిగింది.దీనికోసం వెహికల్ చెకింగ్ మరియు ట్రైన్ చెకింగ్ మరియు సస్పెక్ట్ ప్లేసెస్ మరియు పాత నేరస్తుల ఇండ్లను సోదా చేయడానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేయడం జరిగింది
వెహికల్ చెకింగ్ ను మూడు ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది అవి
1. వన్జీరి చెక్పోస్ట్
2. సిర్పూర్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు చెక్పోస్ట్
3. శివాజీ చౌక్ చింతలమానపల్లి పిఎస్ చెక్పోస్ట్

ఏర్పాటు చేయడం జరిగింది

అదేవిధంగా ట్రైన్ చెకింగ్ కోసం రెండు చెక్పోస్ట్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగింది అవి
1. కాగాజ్ నగర్ రైల్వే స్టేషన్
2. సిర్పూర్ రైల్వే స్టేషన్

వీటితో పాటుగా అనుమానాస్పద స్థలాలు మరియు పాత నేరస్తుల ఇండ్లలో సోదాలు చేయడానికి ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అవి
1. కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్
2. ఇస్గం పోలీస్ స్టేషన్ పరిధిలో కాగజ్ నగర్ రూరల్ సిఐ మరియు ఎస్సై ఇస్గాం గారు
3. పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై పెంచికల్పేట్ గారు
4. దహేగాం పోలీస్ స్టేషన్ పరిధిలో దహేగం ఎస్ఐ గారు
5. కాగజ్ నగర్ రూరల్ పరిధిలో ఎస్సై కాగజ్ నగర్ రూరల్

ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేసి సోదాలు నిర్వహించడం జరిగింది
ఈ సోదాలలో భాగంగా
ఇప్పటివరకు జిల్లాలో 7 కేసులలో 11 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది ఈ 7 కేసులలో 3.112 కేజీ గంజాయి దీని విలువ 77050 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందిజిల్లాలోని చెక్పోస్టులలో సిబ్బంది పహారాతో పకడ్బందీగా 24%ఇ%7 చెక్ పోస్ట్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం డబ్బు ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్పోస్టను నిర్వహిస్తున్నట్లు తెలిపారు
గంజాయి మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలియజేశారు విద్యార్థులు కానీ పిల్లలు కానీ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు అయినట్లయితే వారి యొక్క వివరాలను ఈ నెంబర్కు 8712670523 ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు ఎవరైనా ముత్తు పదార్థాలకు బానిస అయినట్లయితే వారిని డి అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలను మానిపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు గంజాయి మరియు ఇతర నిషేధితమత్తు పదార్థాలు పెంచిన,స్వీకరించిన రవాణా చేసిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు
మాదక ద్రవ్యాలను అరికట్టడం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు సిబ్బంది కృషి చేయాలనీ ఎస్పీ సూచించారు
ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య ఎస్బి సిఐ రాణా ప్రతాప్ అసిఫాబాద్ టౌన్ సిఐ సతీష్ ,ఎస్సై ప్రవీణ్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బీఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్

**-కాంగ్రెస్ పార్టీ బుడ్డర్ ఖాన్ మాటలు నమ్మవద్దు**
**-కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు . . . 420 హామీలు**
**-నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎక్కువ ఓట్లు వస్తే నాకు బలం**
**-నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని వారికి జోలికొస్తే ఖబర్దార్ అని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సన్నాహక బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ , జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు , మాజి ఎమ్మెల్సీ వి.జి గంగాధర్ గౌడ్, జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఆధ్వర్యంలో నగరంలోని ఓ ఫక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న.. ఓడ దిగిన తరవాత బోడి మల్లన్న అన్నట్లు రేవంత్ తీరు ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా అంటూ మాయమాటలు చెప్పి, ఇప్పుడు సీఎం అయ్యాక రైతుల దిక్కు కూడా చూడకుండా హైదరాబాద్ - ఢిల్లీ చక్కర్లు కొడ్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలు దురాశ కు పోయి దుఃఖాన్ని తెచ్చుకున్నారని, కాంగ్రెస్ అబద్ధ ప్రచారాలను నమ్మి మోసపోయారని అన్నారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ అని, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కడ, మూడు పంటలకు ఇస్తానన్న రైతుబంధు ఎక్కడ, 24 గంటల కరెంటు ఎక్కడ, రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు.. ప్రజలకు అబద్ధం చెప్పి.. అధికారం ఎక్కారని, ప్రజలను అరిగోస పెడుతున్నారన్నారు. వడ్లకు అదనంగా 500 బోనాస్ ఇచ్చి వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని, ఇంతవరకు లేదని, స్థానికంగా ఉన్న నిజమాబాద్ ఎంపీ చేసింది శూన్యమన్నారు. ఏ ఒక్క గ్రామానికి వెళ్లి చేసిందిలేదు, సోషల్ మీడియాలో అబద్ధ ప్రచారాలు చెప్పడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఐదు సంవత్సరాలు గడిచిపోయింది ఇంకా రాలేదని, సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీ రీఓపెన్ చేయిస్తానన్నావ్ ఇంతవరకు వూసే లేదన్నారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు నిలదీయండి ఎండగట్టండి కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి ఇంద్ర లక్ష్మి నరసయ్య, పార్టీ సీనియర్ నాయకులు శక్కరీ కొండ కృష్ణ, ఓడెం నరసయ్య, పద్మారావు, నయీమ్ ఆప్షన్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు ఉపసర్పంచులు, యువజన సంఘాల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గోపిరెడ్డి సమక్షంలో

## 15 కుటుంబాలు వైసిపిలో చేరిక



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
నరసరావుపేట మండలం యలమంద గ్రామంలో 15 కుటుంబాలు వైసిపి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా గొపిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతి పక్ష పార్టీలను వీడి వైసీపీ పార్టీలోకి వరుసలు పెరిగాయన్నారు.
వడియరాజులు ,బీసీలు అధికంగా వైసిపి పార్టీలు చేరుతున్నారు. పార్టీలు చేరిన వారికి మళ్లీ అధికారం లోకి వచ్చిన తర్వాత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమం వల్ల ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని,సిఎంజగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైయస్సార్ చేయూత, ఆసరా, పెన్షన్లు ,రుణమాఫీ ,రైతు రుణమాఫీ ఇలాంటి పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. ప్రతి పథకం అందని గడప అంటూ లేదని,రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీ విజయం గొప్ప విజయం సాధించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలో చేరిన చింతపల్లి వాసులు



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
అచ్చంపేట మండలంలో వైఎస్సార్సీపీలోకి చేరికలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. టీడీపీకి చెందిన 20 కుటుంబాలవాళ్ళు వైఎస్సార్సీపీలో చేరారు. పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సీఎం వైఎస్ జగన్ అందించిన సంక్షేమం నచ్చి ఎంతోమంది పార్టీలో చేరుతున్నారన్నారు. మరోసారి తనను ఆదరించి ఆశీర్వదిస్తే పెదకూరపాడు నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా మారుస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో షేక్ నాగూర్ వలి, షేక్ ఖాశింబి, షేక్ రసూల్, షేక్ మీరాబీ, షేక్ మహబూబ్ సుభాని, షేక్ జాన్ సైదా, షేక్ గౌసియా బేగం, నరేష్, మొండెం చిన్నబ్బాయి, సామ్రాజ్యం, వీరరాఘవమ్మ, మంగమ్మ, వెంకట నారాయణ, పసుపులేటి నాగేశ్వరరావు, గురునాథం, బుజ్జి, వెంకటరమణ, సరస్వతి, లక్ష్మీ తిరుపతమ్మ తదితరులున్నారు.

# పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



అక్షరవిజేత, దేవరకొండటౌన్
దేవరకొండమండలంలోని శేరిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆనంతరం ఎమ్మెల్యే ను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బిక్కు నాయక్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు



# సమాచార హక్కు చట్టం 2005

## ప్రభుత్వ కార్యాలయంలో రికార్డులు తనిఖీకి కెమెరా, వీడియో, నిపుణుల సాయం తెలుసుకోవచ్చు

అక్షరవిజేత, దేవరకొండ
కీలక తీర్పులు
1.రికార్డుల తనిఖీ సందర్బంగా దరఖాస్తుదారు కెమెరాలు, వీడియో ఫిలములు వినియోగించవచ్చని సంజయ్ సింగ్ వెర్సస్ ఢిల్లీ పి.డబెల్యూ.డి అప్పీలు సంఖ్య :సిఐసి/డబ్ల్యూబీ/ఏ/2006/00144 తేది 3.2006లో కేంద్ర సమాచార చీఫ్ కమిషనర్ వజహాత్ హబీబుల్లా తీర్పు ఇచ్చారు.
2.దరఖాస్తుదారు కావాలనుకుంటే రికార్డులను ఫొటోలు, వీడియో తీసుకోవచ్చు, కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య: సిఐసి/ఏటీ/సి/2006/00069
3.రికార్డుల్లోని సమాచారాన్ని అర్థం చేసుకునేందుకు నిపుణుల సాయం తీసుకోవచ్చు, కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య : సిఐసి/ఎస్ జి/ఎ/2009/000601/3306
4.తనిఖీ తర్వాత దరఖాస్తుదారు రికార్డుల్లోని పత్రాల నాకళ్లు కావాలంటే ప్రజా సమాచారా అధికారి



నిర్ధాషిత రుసుం తీసుకుని దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని తప్పాక ఇవ్వాల్సిందే. కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య :సిఐసి/ఎస్ జి /ఎ/2011/001733/13970
5.దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారు రికార్డుల తనిఖీకి ఉచితంగా చేసుకోవచ్చు. ఇందుకు




సంబందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ అప్పీల్ సంఖ్య :2028/ఐసి-డిర్/2008, తేది 04 2008లో తీర్పు ఇచ్చింది. సలహాలు సూచనలు కొరకు సంప్రదించవలసిన ఎఫ్ డబ్ల్యు ఓ ఆర్ టి ఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్. ఫోన్ నెం 9885122005

# భీమవరం పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం....

# కొర్లపాటి బ్రహ్మానంద రావు నాయుడు.(కే.బీ.ఆర్. నాయుడు)....!

### నరసింహపురం, కొవ్వాడ అన్నవరం పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం....

### విశేష స్పందన తో సాగిన కాంగ్రెస్ ప్రచారం....



అక్షరవిజేత,భీమవరం:
కేంద్రంలో అధికారం చేపట్టబోయేది ఇండియా కూటమి నర్సాపురం నుంచి నా విజయం ఖాయమని నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి కే.బీ.ఆర్. నాయుడు. అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నర్సాపురం పార్లమెంట్ ,భీమవరం అసెంబ్లీ అభ్యర్థులు కే.బీ.ఆర్. నాయుడు, అంకెం సీతారామ్ భీమవరం లోని పలు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మే నెల 13 జరగబోయే ఎన్నికలలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి చేస్తున్న అరాచక ప్రభుత్వం వల్ల ప్రజలు విసుగు చెందారు కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకోవాలని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 9 గ్యారెంటీలు ప్రజల్లోకి వెళ్లాలి అన్నారు ప్రతి పేద కుటుంబంలో ఒక లక్ష మహాలక్ష్మి పథకం కింద మహిళకు 833 మూడు రూపాయలు ప్రతి నెల మరియు రైతు భరోసా క్రింద రైతు



పెట్టుబడి మీద 50 శాతంతో మద్దతు ధర ఉపాధి హామీ పథకం కింద కూలి రోజుకి 400 రూపాయలు వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్ మరియు వికలాంగులకు 6000 రూపాయలు నెలవారి పెన్షన్ రైతు రుణమాఫీ 2 లక్షలు ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు గ్యారెంటీ ఇల్లు లేని వారికి 5 లక్షల రూపాయలతో పక్క ఇల్లు ఉచిత విద్య కేజీ టు పీజీ ఈ తొమ్మిది గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం ఆయన తెలియజేశారు. బిజెపి పాలనలో ప్రజలకే భద్రత లేదని అన్నారు. వెనకబడిన వర్గాల వారికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, భీమవరం నియోజకవర్గం, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంకెం సీతారామ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్య రాజు( జె ఎస్ ఆర్) రాష్ట్ర అధికార ప్రతినిధి సోడాదాసి గంగయ్య పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్ రాష్ట్ర కార్యదర్శి దుండి. రవివర్మ భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం. రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు. మణికంఠ ముత్యం విజయకుమార్ పాకెర్ల .బాబ్జి కూరెళ్ళ .సాయి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధి చూసి ఓటెయ్యండి....

# అంజి బాబుకు అభివృద్ధి అంటే ఏమిటో తెలియదు...

### నాడు నేడు కూడా నియోజకవర్గాన్ని నేనే అభివృద్ధి చేశాను...

### ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

అక్షరవిజేత,భీమవరం:
ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని ప్రజలు దృష్టిలో పెట్టుకుని మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని స్థాపించే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం రెండో పట్టణంలోని 32, 33, 34, 35 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేసి నేడు తన వల్ల మేలు జరిగితేనే వైసిపి పార్టీకి ఓటు వేయండని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధైర్యంగా ప్రజలను అడుగుతున్నారని అన్నారు. చంద్రబాబు, ఆయన కూటమి ప్రజల వద్దకు వెళ్లి వారు చేసిన అభివృద్ధిని వివరించే అవకాశం కూడా వారికి లేదని అన్నారు. చంద్రబాబు 40 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నానని, 14 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకుంటున్నారని, కానీ ఆయన హయంలో పేదలకు ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చూస్తే రాష్ట్రంలో 31 లక్షల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసిన ఘనత దక్కించుకున్నారని అన్నారు. అంతే కాకుండా నవరత్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తూ లక్షల నుండి 5 లక్షల వరకు వారికి మేలు జరిగే విధంగా పనిచేశారని అన్నారు. మరోపక్క విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడతలవారీగా ముందుగా క్యాలెండర్ ప్రకటించి సంక్షేమ పథకాలను అందించడం జరిగింది అన్నారు. ఎక్కడా కూడా లంచాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి సంక్షేమ పథకాల నగదును జమ చేయడం జరిగిందన్నారు. ఇక భీమవరం నియోజకవర్గానికి వస్తే పదేళ్ళ పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన పులపర్తి అంజిబాబుకు అభివృద్ధి అంటే ఏంటో తెలియదు అన్నారు. ఆయన హయంలో ఆయన చెప్పుకోవడానికి ఒక్క శాశ్వత ప్రాతిపదికన జరిగిన అభివృద్ధి పని ఉందా అని ప్రశ్నించారు. అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండే అంజిబాబును ప్రజలు నమ్మవద్దని ఆయన సూచించారు. తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నానని, కరోనా లో సైతం ప్రాణాలను లెక్కచేయకుండా కరోనా బాధితులకు సేవలు అందించడం జరిగింది అన్నారు. భీమవరం పట్టణాన్ని, వీరవాసరం, భీమవరం మండల పరిధిలోని గ్రామాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. కాబట్టి ప్రజలు ఈ ఎన్నికలలో మరోసారి భీమవరం నియోజకవర్గానికి తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా వైసీపీ నరసాపురం పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమాబాలను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో వైసీపీ ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమా బాల, గ్రంధి బాలాజీ, పార్టీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, రెండో పట్టణ జెసిఎస్ కన్వీనర్ ఏ ఎస్ రాజు, ముత్యాల బుజ్జి,, కొప్పర్తి జనార్ధన్, బొర్రా వాసు, పిప్పల నాని, కైలా పాండురంగారావు, రేవూరి గోగురాజు, అభిరుచి రఘు, కాంట్రాక్టర్ సుబ్బరాజు, కొల్లి ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం ఏప్రిల్ 28,2024
హైదరాబాద్

## ప్రచారంలో దూకుడు పెంచిన స్వతంత్ర అభ్యర్థి బొర్రా



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
సత్తెనపల్లి సుగాలి కాలనీలో ఎన్నికల ప్రచార వేగం పెంచిన సత్తెనపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి బొర్రా వెంకట అప్పారావు,స్థానిక నినాదంతో నియోజకవర్గంలో అన్నీ గ్రామాలలో ప్రచారంలో దూసుకుపోతున్న బొర్రా అనుచరులు. సత్తెనపల్లి పట్టణంలో సుగాలి కాలినిలో ఇంటింటికి కరపత్రాలను పంచుతూ స్వతంత్ర అభ్యర్థి బొర్రా వెంకట అప్పారావు మన ఊరి వాడు స్థానికుడు అంటూ ప్రచార వేగం పెంచి ప్రజలను ఓటు ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తాడువాయి లక్ష్మి, నాదెండ్ల నాగేశ్వరావు,కోట తిలక్, మువ్వా రాము, ఇంకొల్లు శివ, షేక్ ఖాసీం పీర, బొజ్జ రామకృష్ణ, డి నరేష్, గట్టు శ్రీదేవి, తాడువాయి శ్రీను, రంగిశెట్టి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ ఇజ్జత్ కే సవాల్: సీతక్క



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
మీ ఇంటి ఆడబిడ్డ ఇజ్జత్ కే సవాల్ అని చేతి గుర్తుకు ఓటు వేసి సుగుణక్కని గెలిపించాలని కొమురంభీం జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు శనివారం బెజ్జూర్ పెంచికల్పేట్ కార్యకర్తల ఎన్నికల ప్రచార సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు సిర్పూర్ నియోజకవరం ఇన్చార్జ్ రావి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే కోనప్ప తదితరులున్నారు

## నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించిన సీతక్క



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
ఆకలితో ఉన్న వ్యక్తికి అన్నం పెట్టడం అదృష్టం అని కొమురంభీం జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క అన్నారు శనివారం కాగజ్నగర్ పట్టణంలోని బస్ స్టాండ్ ఎదురుగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రాన్ని సీతక్క సందర్శించారు. భోజనం చేసేందుకు వచ్చిన ప్రయాణికులకు భోజనం వడ్డన చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ రావి శ్రీనివాస్ తదితరులున్నారు



# కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరు

**-మళ్లీ సారే రావాలి... కారే గెలవాలి...**
**-తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధిస్తే, ప్రస్తుతం దొంగల పాలన సాగుతుంది**
**-ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలు మళ్ళీ మార్పు కోరుకుంటు న్నారంటే పాలన ఎలా ఉందో తెలుస్తుందన్నారు. సారే రావా లి... మళ్లీ కార్య గెలవాలని గల్లీ గల్లీలో ప్రజలు అనుకుంటు న్నారన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో నిర్వ హించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా పార్టీ కార్యాల యంలో పార్టీ జెండాను నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులుగణేష్ బిగాల, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవ ర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధించారని గుర్తు చేశారు. గత తొమ్మి దేళ్లుగా తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్ వన్ స్థానం లో ఉంచారన్నారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయి ఆత్మహ త్యలు చేసుకుంటుంటే పట్టిం చుకునే నాధుడు కరువ య్యా డనీ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని తమ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు సాధిస్తే ప్రస్తుతం దొంగల రాజ్యం ఏలుతుందన్నారు. ఆరు గ్యారెం టీ ల పేరుతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. రైతుబంధు, రుణమాఫీ, కళ్యాణ్ లక్ష్మి, రైతు బోనస్ ఇవ్వడానికి చేత కాదు గాని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పై లేనిపోని విమర్శలు చేస్తు న్నారనీ ధ్వజమేత్తారు. గ్రామం లో పట్టణంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఎందుకు వచ్చిందని ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎందు కు పోగొట్టుకున్నామని బాధప డుతున్నారన్నారు. మళ్లీ సారే రావాలి కారే కావాలని గల్లీ గల్లీలో మండలాల్లో గ్రామాల్లో మళ్ళీ ఊపు అందుకుంటుంద న్నారు. ఏ లక్ష్యానికి అయితే తమ పార్టీ ఆవిర్భవించిందో ఆ లక్ష్యాన్ని ఒక్కొక్కటిగా గుర్తు చేసుకుంటూ తెలంగాణలో ఏ ఒక్కరికి కూడా సమస్యలు లేకుండా పూర్తి చేయాలని లక్ష్యంతో పని చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణం లెక్కచేయకుండా ఉద్య మం చేసి అన్ని వర్గాలను కలుపుకొని ఏక తాటిపై నడిచి ఉద్యమాన్ని నడిపించిన ఘన త కెసిఆర్ ది అని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యా ప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భా వ దినోత్సవం పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ పండగ వాతావ రణం లో జరుపుకుం టున్నార న్నారు వచ్చే పార్లమెంటు ఎన్ని కల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థులను ప్రతి ఒక్కరిని గెలిపించి ఆశీర్వ దించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నిజామాబాద్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, నగర మేయర్ దండు నీతూ కిరణ్, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, సుజిత్ సింగ్ ఠాగూర్ , సత్య ప్రకాష్ , మాజీ కూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సీర్ప రాజు, ఏనుగదుల మురళి, కరపే రాజు, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామరెడ్డి







అక్షర విజేత గజ్వేల్:-
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామరెడ్డి. బస్టాండు ప్రాంగణం,సమీకృత మార్కెట్, దుకాణాలు,తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ అధికారిగా పనిచేసిన ప్రాంతం నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం దక్కడం గొప్ప విషయం అన్నారు. ఎంపీగా ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే మెదక్ అభివృద్ధి కోసం కృషి చేస్తారని చెప్పారు. మెదక్ పార్లమెంటు పరిధి ప్రజల రుణం తీర్చుకునేందుకు తన ఉమ్మడి కుటుంబ ఆస్తి నుండి 100 కోట్ల రూపాయలతో ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నుంచి నిలకడ లేని మనిషి,బిజెపి నుంచి ప్రగల్భాలు పలికే వ్యక్తి పోటీ చేస్తున్నారని,జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. అలవిగాని హామీలు ఇచ్చి మోసం చేసినందుకు బిజెపి అభ్యర్థిని, గతంలో దుబ్బాకలో ప్రజలు చిత్తుగా ఓడించిన విషయం గుర్తు చేశారు. తాను అలాంటి వాడిని కాదని,ఇచ్చిన మాట కోసం ప్రణమైనా ఇస్తానని చెప్పారు. ఎంపీగా గెలిపిస్తే 5 ఏళ్ల పాటు నిస్వార్థంగా ప్రజలకు సేవా చేస్తానని చెప్పారు. మాజీ సిఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలు మాట్లాడుతూ అందరి మద్దతు వెంకట్రామ రెడ్డికే,ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేలుకు వచ్చిన ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి స్థానిక ప్రజలు స్వాగతం పలికారు. మీరు మా కలెక్టర్ సార్ అంటూ ఆప్యాయంగా పలకరించారు. అధికారిగా తాను అందించిన సేవలను, చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో అందరం కారు గుట్టుకు ఓటు వేసి గెలిపిస్తమని దీవించారు. కేసీఆర్ ఉన్నప్పుడు మంచిగ ఉండేనని,కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు, మహిళలకు,వృద్ధులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ సార్ కి మా మద్దతు ఉంటుందని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఆశీర్వదించారు.






# కులం పేరుతో దూషించిన వ్యక్తినితక్షణమే అరెస్టు చేయాలి



అక్షర విజేత, రాయికల్:
రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంబేద్కర్ సంఘ నాయకులు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ బుధవారం రోజున రాత్రి 10 గం: ల కు రోడ్డుపైన వెళ్తున్న ఉదయ్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులస్తు లైన ఓ వ్యక్తి దాడి చేసి కులం పేరుతో దూషించినట్లు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా ఎఫ్.ఐ.ఆర్ నమోదైనదని, ఇప్పటికీని నిందితున్ని అరెస్టు చేయకపోవడంతో పత్రికాసమావేశం నిర్వహించామని, దాడి చేసి కులం పేరుతో దూషించిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. సదరువ్యక్తితో ప్రాణ భయం ఉన్నదని, మాపై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారని, ఇలాంటి చర్యలను ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కరంగుల వసంత కుమార్ అన్నారు. తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని, బాధితుడి కి అధికారులు న్యాయం చేయాలని మండల అధ్యక్షుడు రాజనాల మధు అన్నారు.ఈ కార్యక్రమంలో రామాజీపేట ఆలిండియా అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకు పోతున్న ఏలేటి అశ్విన్ రెడ్డి



అక్షరవిజేత, బోథ్
మండలంలోని సోనాల, పార్డి, గొల్లపురు గ్రామంలో ఏలేటి అశ్విన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా అశ్విన్ కు బ్రహ్మరథం పడుతున్నారు మరియు ఈయన ఆధ్వర్యం లో బీ జె పి పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరుతున్నారు ఈ కార్యక్రమంలో కోవ దౌలత్ రావ్ మొకాశి, కాంగ్రెస్ నాయకులు, ఆశ రెడ్డి, సాగర్, గుడాల శేఖర్, పొచ్చెర భోజన్న, గాజుల పోతన్న, సంగపాల్, విజయ్ భాస్కర్, కసిరే పోతన్న , చెట్లపల్లి అనిల్, మద్దెల మహేష్, బిర్ణంది గణేష్, ఈర్ల సుధాకర్, అరె చందు, శ్యామ్, మరియు గ్రామస్థులు ఎంపీటీసీ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పంచ్ లు, కిసాన్ సెల్, ఎస్సీ సెల్, ఎస్టి సెల్ , బీసీ సెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద బిమన్న దేవుని ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు తమ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు ఈ కార్యక్రంలో జెడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్ ఎంపీపీ శ్రీదేవి సహకార సంఘం చైర్మన్ చుంచు శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి వెడ్మ కమల మాజీ సర్పంచ్ లయ ఉప సర్పంచులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే వైసిపి గెలవాలి:: ఆడారి ఆనంద్ కుమార్



అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖపట్నం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ తన ప్రచారాన్ని నియోజకవర్గంలో ముమ్మరం చేశారు,గెలుపే ధ్యేయంగా మండే ఎండలను కూడా లెక్కచేయకుండా,మండుటెండలో నిరంతరం తన అనుచర గణంతో కలిసి అలుపన్నది ఎరుగకుండా ప్రచారం చేస్తున్నారు, దీనిలో భాగంగా శనివారం జీవీఎంసీ 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, కార్యక్రమంలో పాల్గొన్న ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా మరల జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలంటే మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నాకు, అలాగే ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న బొత్స ఝాన్సీ లక్ష్మికి కలిపి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను అభ్యర్థించారు, అలాగే జీవీఎంసీ 61 వ వార్డు ప్రజలు ఒక్కసారి తనకి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించినట్లైతే ఐదేళ్లపాటు సేవలందిస్తానని, ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని, ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు, చంద్రబాబు నాయుడు మాటలకు మోసపోవద్దని రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఏ ఎమ్మెల్యేగా మీ అండదండలతో నేను గెలవడం ఖాయమని అన్నారు, ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షో ను మల్కాపురం మెయిన్ రోడ్డు నుండి గొల్ల వీధి, రెడ్డి వీధి, ప్రకాష్ నగర్, నగరాల వీధి, అంబేద్కర్ కాలనీ, ఏడుగుల్లు మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ రోడ్ షో లో ఆనంద్ కుమార్ కు అడుగడుగునా ప్రజలు పూలమాలలతో హారతులతో బ్రహ్మరథం పట్టారు, కృష్ణ బార్ వీధి నుండి ఏడుగుల్ల వరకు ఉన్న ప్రధాన రహదారి కార్యకర్తలతో క్రిక్కిరిసిపోయింది, ఎటు చూసినా వైసిపి జెండాలు, ఆనంద్ బాబు జిందాబాద్, జగన్ అన్న జిందాబాద్ అంటూ ఆ ప్రాంతం మారుమ్రోగిపోయింది, ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కేబుల్ వాసు, వైయస్సార్సీపీ నాయకులు ఎం అప్పారావు, నూక రెడ్డి, అంగ వర్మ, బోగవల్లి నాగభూషణ్, పిలక రాము, వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# ఎన్డీఏ కూటమితోనే బిసిలకు రక్షణ బిసీ సంక్షేమ సంఘం నాయకులు



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:

పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,గురజాల మాజీ ఎమ్మెల్యే, గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో టిడిపి-జనసేన-బిజెపి ఎన్డిఏ కూటమికి మద్దతు ప్రకటించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే బీసీలు అభివృద్ధి చెందుతారని,రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఎన్డిఏ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్డీఏ ప్రభుత్వం వస్తేనే బీసీలకు రక్షణ ఉంటుందని, వైసిపి పాలనలో బీసీలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.పల్నాడులో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, జంగా కృష్ణమూర్తి వంటి బీసీ నాయకులను ఎదగనివ్వకుండా ఒక కులం వారు అడ్డుపడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య రాజ్యంలో రాజ్యాంగాన్ని వైసిపి కూని చేసిందని, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని ఎద్దేవ చేశారు. జై బీసీ జై జై బీసీ జయహో బీసీ అని బిసి నాయకులు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర రావు గారు, యువజన విభాగం అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ యాదవ్, తురక వీరస్వామి, జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య, బీసీ నాయకులు అక్కినపల్లి బాలయ్య, అధికార ప్రతినిధి బాదుగుండ్ల శ్రీనివాసరావు, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ తన్నీరు రాంజనేయులు, వెంకయ్య, పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ యామా మురళి, గురజాల నియోజకవర్గం అధ్యక్షులు కొక్కెర కొండలు, పట్టణ అధ్యక్షులు ఎడవల్లి కొండలు, పట్టణ కార్యదర్శి దూదేకుల ఖాసిం , పుల్ల శ్రీరామ్, చింతల అజయ్, ఎలగాల శేషగిరి, ఎలగాల రామారావు, దాసరి నాగరాజు, బత్తుల రాంబాబు, వల్లపు రామకృష్ణ, జెమిని, తిరుమలరావు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీల ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మే 29 నుంచి ఆసిఫాబాద్ జిల్లాలో సదరం శిబిరాలు



| Date | Category | Name of the Doctor | V |
|---|---|---|---|
| 29.04.2024 | Hearing Impairment | Dr. Sridhar Babu / Ravinder Reddy | DCHS Asi |
| 29.04.2024 | Visual | Dr. Vishaka | DCHS Asi |
| 30.04.2024 | MI/MR | Dr. Ravivarma | DCHS Asi |
| 30.04.2024 | Orthopedic | Dr. K. Krishna | DCHS Asi |
| 7.05.2024 | Visual | Dr. Vishaka | DCHS Asi |
| 18.05.2024 | MI/MR | Dr. Ravivarma | DCHS Asi |
| 21.05.2024 | Hearing Impairment | Dr. Sridhar Babu / Ravinder | DCHS Asi |

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏప్రిల్ 29 నుంచి మే 28 వరకు వివిధ తేదీల్లో సదరం శిబిరాలు నిర్వహించనున్నట్లు కొమురంభీం జిల్లా వైద్య శాఖ అధికారులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు మీ సేవ కేంద్రాల్లో సదరం స్లాట్లు బుక్ చేసుకోవాలని సూచించారు మరిన్ని వివరాలకు జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు

# మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ లో చేరిక



అక్షర విజేత గజ్వేల్:-
సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ సింగారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిజెపి సీనియర్ నాయకుడు మంద స్వామి, తెరాస నాయకులు గమ్మ స్వామి, గొల్ల మల్లేశం, గోపాల్ రెడ్డి, వివిధ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించిన తుంకుట నర్సారెడ్డి. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని దీనికి నిదర్శనం దీనికి నిదర్శనం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే అని బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకో లేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యకర్తలకు సుముచిత గౌరవం లభిస్తుందని అన్నారు..

# మండుటెండలో జొన్న రైతుల నిరసన



అక్షరవిజేత, బోథ్
మండల కేంద్రంలో గల మార్కెట్లో వివిధ గ్రామాలకు చెందినటువంటి జొన్న రైతులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి జొన్న కొనుగోలు కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సంవత్సరం వాతావరణం బాగుండి జొన్న పంట ఎకరానికి 25 నుండి 30 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఎకరానికి 8 క్వింటాళ్ల 85 కిలోలు మాత్రమే కొనుగోలు చేయడం సరికాదని మిగతా పంట అమ్ముకోవడానికి దళారుల వద్ద మోసపోతున్నామని గత ప్రభుత్వం పోయిన ఏడాది ఎకరానికి 13 క్వింటాళ్ల కొనుగోలు చేసిందని ఈ సంవత్సరం అధిక దిగబడి ఉంది కాబట్టి ఎకరానికి కనీసం 15 నుంచి 20 క్వింటల్లా ఎం ఎస్ పీ రేటుతో తీసుకోవాలని రైతులు కోరుచున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా కొనుగోలు చేపడితే సోమవారం మండలంలోని అన్ని గ్రామాల జొన్న రైతులు భారీ మొత్తంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు గొర్ల రాజు యాదవ్, అనిల్ అప్ప, ఆప్కా సంజీవ్ రైతులు, కన్నుట్ట బ్రీంరావు, సోనాల రవీందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



STAY CONNECTED
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం ఏప్రిల్ 28,2024
హైదరాబాద్

## ఉత్తమ అంగన్వాడి ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న జి, కృష్ణవేణి!!



అక్షర విజేత, శివంపేట. ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా శివంపేట మండల అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి ఉత్తమ అంగన్వాడి ఉపాధ్యాయురాలుగా అవార్డును మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ చేతుల మీదుగా అవార్డునుఅందుకున్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ హేమ భార్గవి, సూపర్వైజర్ సంతోషిని, తదితరులు పాల్గొన్నారు.

## భారీగావైసీపీలో చేరికలు - రేచర్ల పంచాయితీ లో ఖాళీ అవుతున్న తెలుగుదేశంపార్టీ




అక్షర విజేత: చింతలపూడి
వై సీ పీ రాష్ట్ర ప్రధనకార్యదర్శి నూజివీడు చింతలపూడి నియోజక వర్గ పరిశీలకులు గోరుముచ్చు గోపాల్ యాదవ్ నేతృత్వంలో, నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజు సమక్షంలో మండల వై సీ పీ అధ్యక్షురాలు జగ్గవరపు జానకి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3గంటలకు రేచర్ల పంచాయితీ లో చింతలపూడి యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి రేచర్ల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మరియు చింతలపూడి మండల రైతు ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సర్పంచ్ గా పోటీ చేసిన ఉలాస వెంకటేశ్వరరావు మరియు తెలుగుదేశం వార్డు మెంబర్ రాణి లు మరొక 50కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణవత్ రాంబాబు ,సర్పంచ్ శివరామకృష్ణ , నాయకులు వెంకట్రామి రెడ్డి ,మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ టవర్స్ లో కేకే రాజు గడప గడపకు ప్రచారం



అక్షర విజేత విశాఖ బ్యూరో:: విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి సీతమ్మధార రైతు బజార్ సమీపంలో గల ఆక్సిజన్ టవర్స్ లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కే కే రాజు గడప గడపకు వెళ్లి తన ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గత ఐదు సంవత్సరాలలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని టవర్స్ లొ ఓటర్లను అభ్యర్థించారు, ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ నన్ను మీరు ఆశీర్వదించి గెలిపించండి నేను మీకు అండగా ఉంటాను అన్నారు, కార్యక్రమంలో కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి, అశోక్ రెడ్డి, సతీష్ వర్మ, రాజేష్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అభివృద్ధిని వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని టవర్స్ లొ ఓటర్లను అభ్యర్థించారు, ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ నన్ను మీరు ఆశీర్వదించి గెలిపించండి నేను మీకు అండగా ఉంటాను అన్నారు, కార్యక్రమంలో కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి, అశోక్ రెడ్డి, సతీష్ వర్మ, రాజేష్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న బీబీ పాటిల్...

## అందోల్ నియోజకవర్గం లో బిబి పాటిల్ ప్రచారంకు నీరాజనం

- పల్లె పల్లెలో ప్రజాభిమానం చూరగొన్న బిబి పాటిల్
- అభివృద్ధి చేసిన ఆదరించండి
- భవిష్యత్ బాజాపా దే బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్



అక్షర విజేత,అందోల్ : - అందోల్ నియోజకవర్గం లో బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. అంతకుముందు బిబి పాటిల్ అల్లాదుర్గ్ లో ఈ నెల 30 న ప్రధాని మోదీ పాల్గొనే విశాల్ జన సభ వేదిక, పార్కింగ్, సభ ప్రాంగణం ను పరిశీలన చేశారు. చౌటకూర్ మండలం వెండికోల్ గ్రామం, జోగిపేట పట్టణం , టేక్మాల్ లో ఎన్నికల ప్రచారం చేపట్టారు.జోగిపేట్ లో శ్రీ మహాత్మా బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిబి పాటిల్ మాట్లాడుతూ...
దేశంలో ప్రజలు బిజెపి కి బ్రహ్మరథం పడుతున్నారు అని పేర్కొన్నారు. ప్రపంచంలో దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన మోడీకి ప్రజలు మరోసారి పట్టంకడుతారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని ఎద్దేవా చేశారు. భవిష్యత్ బాజాపా దేనని బిబి పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను ఈ పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని, ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కేవీబీపురం మండల సచివాలయలో వరుస ముమ్మర తనిఖీలు పలువురు సిబ్బందలుకు షోకాజు నోటీసులు జారీ



అక్షర విజేత కెవిబిపురం
తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం లొ సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఎలక్షన్ కోడ్ నియమించడంతో అన్ని శాఖల అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అప్రమత్తంగా ఉండాలని విధులకు సక్రమంగా హాజరు కావాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పలుమార్లు మండల సిబ్బందికి సమావేశాలు ఏర్పాటు చేసి హుకుం జారీ చేసినప్పటికీ కెవిబిపురం మండలంలోని కొన్ని సచివాలయాల సిబ్బందిలో చలనం లేనట్టుగా గుర్తించిన ఎంపీడీవో రెడ్డయ్య తనిఖీలు ముమ్మరం చేశారు ఈ తనిఖీల్లో కొన్ని సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని సోకాజు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం బయోమెట్రిక్ ఆధారంగా కనిపెట్టిన ఎంపీడీవో రెడ్డయ్య సిబ్బందికి గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఏ సమాచారం అడిగిన క్షణాల్లో ఇవ్వాలని మొబైల్ ఫోన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండలంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నట్లు సమాచారం దీంతో ఎంపీడీవో రెడ్డయ్య తనిఖీలు ముమ్మరం చేశారు శుక్రవారం శనివారం మండలంలో పలు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు సిబ్బంది పనితీరును పరిశీలించారు హాజరు సైతం పరిశీలించారు విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు

## పురుగుల మందు తాగి ఒకరు, ఉరి వేసుకుని మరొకరు మృతి కేసు నమోదు చేసిన పోలీసులు

అక్షర విజేత అలంపూర్
జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో తెలుగు వెంకటేష్ వయస్సు (54) సంవత్సరాలు కడుపునొప్పి భరించలేక శుక్రవారం పురుగుల మందు తాగాడు కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.
ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం గ్రామంలో శుక్రవారం మధ్య రాత్రి కుటుంబ కలహాలతో డాకేశ్వర్ రెడ్డి (38) తన ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందాడని మృతుని అన్న తిరుపతిరెడ్డి మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## రాజగోపాల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



అక్షర విజేత నంగునూరు:- నంగునూర్ మండల్ రాజగోపాల్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముంద్రాయి బస్టాండ్ వద్ద వద్ద వెహికల్ చెకింగ్ లో భాగంగా ఉదయము 3 గంటల సమయంలో ముంద్రాయి బస్టాండ్ వద్ద ఒక డీసీఎం లో డ్రైవర్ కుమార్ 12 క్యాటన్స్ బీర్లను సుమారు 24 వేల రూపాయల విలువ గల మద్యం అక్రమంగా సంగారెడ్డి నుండి హుస్నాబాద్ కు తరలిస్తుండగా రాజగోపాల్పేట్ పోలీసులు పట్టుకొని పీఎస్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగింది

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు విచారించిను డి.ఎస్పి. రఘుచందర్



అక్షర విజేత, రాయికల్:
రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై డీఎస్పీ రఘుచందర్ విచారణ జరిపారు. కేసు వివరాల్లో 2024 ఏప్రిల్ 24 తేదీన రాత్రి10 గ:ల సమయంలో రామాజీపేట గ్రామానికి చెందిన జకిలేటి హరీష్ రావు అనే వ్యక్తి తన బంధువుల పెళ్లి సందర్భంగా డి.జె (సౌండ్ బాక్స్ లు) దగ్గర బంధువులతో సహా డ్యాన్స్ లు చేస్తుండగా, అటు వైపు వెళ్లిన మ్యాకల ఉదయ్ అనే వ్యక్తి ని ఆపి, చేతులతో కొట్టి, కులం పేరుతో దూషించినాడని, ఉదయ్ రాయికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైందన్నారు.ఈ కేసు దర్యాప్తు అధికారి అయిన జగిత్యాల డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ( డీ.ఎస్పీ) రఘు చందర్ నేర స్థలానికి వెళ్లి స్థానిక సాక్షులను విచారించారు . డీఎస్పీ రఘుచందర్ తో పాటు రాయికల్ ఎస్సై అజయ్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు .

## దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్



అక్షరవిజేత,టేక్మాల్ :
దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.మండల కేంద్రమైన టేక్మాల్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా బిబి పాటిల్ మాట్లాడుతూ...దేశంలో ప్రజలు బిజెపి కి బ్రహ్మరథం పడుతున్నారు అని పేర్కొన్నారు. ప్రపంచంలో దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన మోడీకి ప్రజలు మరోసారి పట్టంకడుతారని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని ఎద్దేవా చేశారు. భవిష్యత్ బాజాపా దే నని బిబి పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను ఈ పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని, ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గుప్తా, సిద్ధి రాములు, రాజు, పవన్, రాములు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కొండ విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన సింగపూర్ యువకులు..



అక్షరవిజేత, శంకర్ పల్లి
నరేంద్ర మోదీ పాలనను కొనసాగించేందుకు దేశంలోని యువకులంతా కృతనిశ్చయంతో పని చేస్తునవారన్నారని చేవెళ్ల లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపాలిటీ సింగాపురం వార్డుకు చెందిన సుమారు 50 మంది యువకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఇటీవల బీజేపీలోకి భారీగా చేరికలు పెరిగాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. దేశ వ్యాప్తంగా ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, మోడీకి ఓటు వేయాలన్నారు. కాబట్టి చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు ఓటు శాతం పది రెట్లు పెంచి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ తనకు దక్కనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తామంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో భాగం కావాలన్ని లక్ష్యంతోనే బీజేపీలో చేరామని పార్టీలో చేరిన యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.